నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
సోమవారం అక్టోబర్14, 2024

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 2006-07లో జాగృతి విద్యా నికేతన్‌లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాము ఒకరి నొకరు కలుసుకొని చిన్ననాడు చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడి పారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈగ సత్యనారాయణ, కారుపోతుల విజయ్‌కుమార్, వరంగంటి సంతోష్, ఆడుప మహేష్, బండారి రాజ్‌కుమార్, బొజ్జ విజయ్, నరిగే శివరాజ్, విద్యార్థులు దుండి రంజిత్, శంకేషి ప్రమోద్, తౌటి రవికుమార్, క్రాంతి, చిరంజీవి, అల్లాడి ప్రవంతి, కుండే ప్రవంతి, సమత, బొబ్బ రాధిక, ధోని మౌనిక పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని ఆశాలపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గల గీతాంజలి ఆశ్రమ ఉన్నత పాఠశాల 2010-2011 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆశాలపల్లి స్టేజి వద్ద గల కూచన గార్డన్‌లో ఘనంగా జరిగింది. 13ఏండ్ల తర్వాత కలు సుకొని ఒకరికొకరు ఆప్యా యంగా పలకరించుకొని వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు. చిన్ననాటి తరగతి గది తీపి గుర్తులను గుర్తుకు తెచ్చుకొని అవధులు లేని సంతోషాన్ని వ్యక్తం పరిచారు. ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల కరస్పాండెంట్ కుమారస్వామి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కళ్యాణి, విజయలక్ష్మి మహేందర్, పంచకం నర్సయ్యలను ఆహ్వానించి వారిని మెమొంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వినోద్ కుమార్, హరీష్, కె రాజు, కె అనిల్, శ్రవణ్, వినయ్, రజనీకాంత్, రాము, జి అనిల్, సిహెచ్ రాజు, సందీప్, వినయ్, వరుణ్, సౌజన్య, శ్వేత, స్వాతి, మౌనిక, సంధ్య, సజన తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ పాస్టర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లిలో ప్రపంచ పాస్టర్స్ డే సందర్భంగా ఆదివారం గ్రామంలోని ఎక్ల షియా పెంత కోస్తు చర్చిలో సంఘ పెద్దలు రజిత కుమార్ ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా శాలువాతో పాస్టర్ సుమన్ అరుణను సన్మా నించారు. ఈ సందర్భంగా కేక్ మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలీయా, స్వరూపబాబు, కష్ట వేణి దయాకర్, సౌజన్య పూలమ్మ, మానస కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఇల్లంద ఆలయంలో చోరీ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో శనివారం రాత్రి దొంగలు బీభత్సం సష్టించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు జమ్మి పూజ చేసి అర్చకులు రాత్రి తాళాలు వేసి వెళ్లిపోయారు. అయితే దొంగలు గేట్‌ను వంచి రెండు హుండీలను అపహరించి బీరువా తెరిచి చిందర వందర చేశారు. దేవాలయం వెనుక ఉన్న పంట పొలాల్లో హుండీలను పడేసి నగదును ఎత్తుకెళ్లారు. వర్ధన్నపేట పట్టణ పరిధిలోని ఓ కూల్ డ్రింక్స్ షాపులో సైతం దొంగలు గ్యాస్ సిలిండర్, పొయ్యి, కూల్ డ్రింక్స్, తదితర వస్తువులను దొంగిలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాలకు వెళ్లి విచారణ చేపట్టారు.



మిత్రుడి కుటుంబానికి రూ.26వేల500 ఆర్థికసాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆదివారం రూ.26వేల500 ఆర్థికసాయం అందించారు. సిద్దార్థ గురుకుల హైస్కూల్‌లో 2004లో పదో తరగతి చదివిన తోటి మిత్రుడు మండల రమేష్ తండ్రి మండల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. తనతో చిన్ననాడు చదువుకున్న తోటి మిత్రులు అతని కుటుంబాన్ని పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రూ.26వేల500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు సుంకరి సంతోష్‌రెడ్డి, మొగిలి వెంకట్‌రెడ్డి, కడారి రమేష్, పోలపోయిన పవన్, ఆయాస్, బోదాసు పూర్ణచందర్, దయ్యాల సదానందం, పల్లకొండ కుమారస్వామి, ఆరె రాజు, ఫయాస్, రేగుల అరుణ్ రాజ్, కెంచ అనిల్, కుండె నరేష్, చిట్టె కుమార్, మేకల రాజశేఖర్, కొంకాల గౌతమ్, సిద్ధ రమేష్, చీర రమేష్, హంస రమేష్, గుంజ అశోక్, బానోత్ మోహన్, బానోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు సమీర్ ఎంపిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని ఎల్బీనగర్‌కు చెందిన మసుమ్ అలీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎండీ సమీర్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం పాఠశాల ప్రధానో పాధ్యాయుడు డాక్టర్ స్వామి మాట్లాడుతూ గద్వాల జోగులాంబ జిల్లాలో ఈ నెల 14నుండి 17వరకు జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి సమీర్ అవకాశం పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్ మోహన్, బాల్‌రెడ్డి, కనకయ్య కమలాకర్, బిక్షపతి, కిషన్, శ్రీధర్ ఆచార్యులు, దేవేందర్, భాస్కర్ పాల్గొన్నారు.



దసరా ఉత్సవాల్లో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన సొంత గ్రామంలో నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొని జమ్మి పూజ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరంతా కలియ తిరుగుతూ అందరినీ పేరు పేరునా పల కరిస్తూ తన ఆప్యాయతను చాటుకున్నారు. ఆయనతో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు, గోనె సంపత్, మాడుగుల రాజు, రంగు కుమార్, మేరుగు వెంకటేశ్వర్లు, బోట్ల కిష్టయ్య, బరిగెల విజయ బొట్ల భాస్కర్ చీదురు తిరుపతి, నాగుల బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

రెడ్లవాడలో పండుగ పూట విషాదం

నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన నీరటి రమేష్(49) అనే వ్యక్తి రెడ్లవాడ గ్రామంలోని ఊరకుంట ఆదివారం ఉదయం చేపల వేటకు వెళ్లి చెరువులో పడి మృతి చెందాడు. చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన రమేష్ చేపల వలను తీస్తున్న క్రమంలో నీటిలో రమేష్‌కు వల చిక్కుకొని మృతి చెందినట్లు గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. పోలీసులు శవ పంచానామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

శ్రీశైలం మృతి పార్టీకి తీరని లోటు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

నవ తెలంగాణ-గోవిందరావుపేట

సీనియర్ నాయకులు శ్రీశైలం మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం గోవిందరావుపేట గ్రామ కమిటీ సభ్యుడు గాదె శ్రీశైలం అనారోగ్యంతో మృతి చెందాగా శ్రీశైలం భౌతిక కాయం మీద ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా శ్రీశైలం సేవలను వెంకటరెడ్డి కొని యాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పొదిలి చిట్టిబాబు, అంబాల మురళి, గుండు సత్యనారాయణ, గుండు రామస్వామి, నాళి ఐలయ్య, కాపకోటేశ్వరరావు, కట్ట వెంకటేశ్వరరావు, నాలి నర్సయ్య, సోలిపురం రాజు, కూన వెంకన్న, రాగం రాజు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో కొండా వర్సెస్ రేవూరి

- ఫ్లెక్సీ ఏర్పాటుపై ఇరు వర్గాల వివాదం
- ఎమ్మెల్యే రేవూరి ఫోటో లేదని ఘర్షణ
- కొండా వర్గీయులు దాడి చేశారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు
- పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో నిరసన
- ధర్మారం వద్ద రాస్తారోకో
- సీఐ సీట్లో కూర్చొని డీసీపీ, ఏసీపీ, సీఐని రిలీవ్ చేయాలని కొండా' డిమాండ్
- మంత్రితో మాట్లాడిన సీపీ అంబర్ కిషోర్ ఝా





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పరకాల శాసనసభ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి ఇప్పటి వరకు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతూనే ఉంది. రోజురోజుకు అధికార పార్టీలో వర్గ పోరు ముదురుతుంది. తాజాగా దసరా పండుగను పురస్కరించుకొని గీసు కొండ మండలం ధర్మారం వద్ద కొండా వర్గీ యులు గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీల ను ఏర్పాటు చేశారు. అయితే ఆ ఫ్లెక్సీల్లో ఎమ్మెల్యే రేవూరి ఫొటో లేదు. దీంతో ఆయన వర్గీ యులు ఫ్లెక్సీలను చింపేశారనే అనుమానంతో కొండా వర్గీయులు రేవూరి వర్గీయులపై దాడికి పాల్పడ్డారు.

ఈ క్రమంలో తనపై ఐదుగురు దాడి చేశారని ధర్మారంలో రేవూరి వర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గీసుగొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కొండా వర్గీయుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆదివారం కొండా వర్గీయులు వరంగల్-నర్సంపేట రహదారి ధర్మారం రైల్వేగేట్ వద్ద ధర్నా చేపట్టారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులకు, రాస్తారోకోలో పాల్గొన్న వారి మధ్య వాగ్వాదం నెలకొంది.

ఈ విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ హుటాహుటినా గీసుగొండ పోలీసుస్టేషన్‌కు బయలుదేరారు. అప్పటికే ఆ మార్గంలో ధర్నా నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో మంత్రి కొండా కార్యకర్తలతో కలిసి ఆటోలో పోలీసుస్టేషన్‌కు చేరుకుని వరంగల్ పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసి గీసుగొండకు పిలిపించు కున్నారు. మంత్రి సురేఖ సీఐ సీట్లో కూర్చొని తన వర్గీయులను ఎందుకు అరెస్టు చేశారని పోలీసుల ప్రశ్నించారు. ఈ క్రమంలో సీపీ గీసుగొండ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. మంత్రి సురేఖ సీపీతో మాట్లాడుతూ తమ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసిన కొటిన డీసీపీ, ఏసీపీ, సీఐపై చర్యలు తీసుకుని వారిని రిలీవ్ చేయాలని కోరారు. కొద్దిసేపటి తర్వాత మంత్రి సురేఖ స్టేషన్ నుంచి వెళ్లిపోయారు.

నియోజకవర్గంలో నివురుగప్పిన నిప్పులా వర్గాపోరు

పరకాల నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ కొండా సురేఖ సొంత మండలంగా భావించే గీసుగొండలో తన మార్కును నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉంది. అయితే అసెంబ్లీ ఎన్నికల నుంచీ తన వర్గీయులను కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా ప్రతీ విషయంలోనూ ఎమ్మెల్యే వర్గంతో కాకుండా తాను మరో వర్గాన్ని పెంచిపోషిస్తూ వర్గాలకు తెరలేపారనేది ఈ వర్గపోరుతో స్పష్టంగా కనబడుతోంది.

కొద్ది నెలల క్రితం కొండా అనుచరుడిగా పేరున్న రడం భరత్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నించారు. అయితే ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి రడం భరత్‌ను పార్టీలోకి ఆహ్వానించకపోగా పరకాల పోలీసుస్టేషన్‌లో సైతం భరత్‌పై కేసులు పెట్టించారు. దీంతో రడం భరత్ కొండా దంప తులను ఆశ్రయించగా ఎమ్మెల్యే రేవూరిపై కొండా సురేఖ ఫోన్‌లో నిప్పులు చెరిగారు. ఎట్టకేలకు కొండా దంపతుల ఆధ్వర్యంలో భరత్ తూర్పు నియోజక వర్గంలో కాంగ్రెస్‌లో చేరారు. అప్పటి నుంచి కొండా-రేవూరి మధ్య వర్గపోరు మొదలై కొనసా గుతూనే ఉంది. పరకాల నియోజకవర్గంలో కొండా-రేవూరి వర్గాలు ప్రతీ గ్రామంలోనూ కొనసా గుతున్నాయి. ఈ వర్గపోరు శృతిమించకముందే అధిష్టానం జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు.

పోలీసుస్టేషన్‌ను ముట్టడించేందుకు యత్నం

రాస్తారోకో విషయం తెలుసుకున్న కొండా సురేఖ వర్గీయులు నియోజకవర్గ వ్యాప్తంగా గీసుగొండకు చేరుకున్నారు. ఈ క్రమంలో గీసుగొండంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఓ వైపు పోలీసుస్టేషన్‌ను ముట్టడించే కొండా వర్గీయులు యత్నం చేశారు. ఈ విషయం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సర్వత్రా చర్చనీయాశంమైంది.

బిల్లుల చెల్లింపుల్లో అలసత్వం వీడాలి

- అప్పుల ఉబిలో పడుతున్న దళిత కాంట్రాక్టర్లు
- ఏడాది నుంచి బల్దియా చుట్టూ ప్రదక్షిణలు
- బిల్లులు చెల్లించాలని వేడుకోలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహ నగర పాలక సంస్థలో అభివృద్ధి పనులు పూర్తయిన బిల్లులు చెల్లించడంలో బల్దియా అధికారులు అలసత్వం వహిస్తున్నారని దళిత కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లు ఆర్థికంగా వెనుకబాటు ఉండటంతో ఒక పని పూర్తి అయి బిల్లు వస్తేనే మరొక అభివృద్ధి పని చేయడానికి సహసించే పరిస్థితి నెలకొని ఉంది. అభివృద్ధి పనులు చేయడానికి ఆర్థిక స్తోమత లేక వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి పనులు పూర్తి చేస్తే ఏడాది నుండి బల్దియా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అధికారులు మాత్రం కనీసం బిల్లులు చెల్లించాలనే ఆలోచన కరువైందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకొని దళిత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారో లేదో వేచి చూడాల్సిందే.



బిల్లులు వెంటనే చెల్లించాలి

(గోవిందు రమేష్ బల్దియా కాంట్రాక్టర్)



గొర్రె కుంట శివారు హరిహర ఎస్టేట్‌లో రూ.16 లక్షల పార్క్ పని పూర్తి చేసి ఏడాది గడిచింది. వెంటనే బిల్లులు చెల్లించాలని పలు మార్లు కమిషనర్ ప్రత్యేకంగా చెప్పినా ఇంత వరకు బిల్లులు మాత్రం చెల్లించడంలో ఆలస్యం అవు తుంది. పనులు చెయ్యడానికి తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు పడుతున్నాం. వెంటనే బిల్లులు చెల్లించి దళిత కాంట్రాక్టర్లను ఆదుకోవాలి.

దసరా ఉత్సవాలకు శాశ్వత స్థలం కేటాయిస్తాం

మంత్రి కొండా సురేఖ హామీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

30ఏండ్లుగా కాశిబుగ్గలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రావణాసుర వధ, దసరా వేడుకలకు శాశ్వత స్థలం కేటాయిస్తామని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. శనివారం చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణాసుర కార్యక్ర మానికి మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవాలకు శాశ్వత స్థలం లేకపోవడంతో ఇబ్బందు లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బల్దియా మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఇంతేజర్‌గంజ్ సిఐ షుకూర్, కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ బయ్య స్వామి, కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, తూర్పాటి సులోచన, సారయ్య, నాయకులు వన్నాల వెంకటరమణ, గోపాలనవీన్‌రాజ్, ఉత్సవ సమితి ప్రతినిధులు వేముల నాగరాజు, గోరంటాల మనోహర్, చిలివేరు శ్రీనివాస్, నవీన్, ఓం ప్రకాష్, కొరారియ, శ్రీనివాస్, థామస్, యాదగిరి శ్రీనివాస్ చంద్రశేఖర్, సాంబశివుడు, సత్య నారాయణ, మార్టిన్‌లూథర్, రమేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.



దుండగులను కఠినంగా శిక్షించాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని దేశాయిపేట కూడలిలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని శనివారం దసరా పండగ రోజు అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని, వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం దేశాయిపేట ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి అక్కడే నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు ఈ విషయంపై ఏసీపీ నందిరాం నాయక్ సీఐలతో పాటు పోలీసు టీం చేరుకొని ఆ విగ్రహానికి మరమత్తులు చేయించి పునర్ ప్రతిష్ఠించి తిరిగి జ్యోతి విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళు లర్పించారు. అనంతరం జరిగిన ఘటనకు కారకులైన దుండగులను ఎంతటి వారైనా శిక్షి స్తామని ఈ సందర్భంగా ఏసీపి నందిరామ్‌నాయక్ తెలపడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయ కులతో పాటు బీసీ టీసీ జాక్ నేతలు తిరునహరి శేషు, సురేందర్, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి ఎండి బషీర్, బీఎస్పీ వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను అనిల్‌కుమార్, రవీందర్, ఎల్లాస్వామి, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ : దేశయిపేట సెంటర్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. దేశాయిపేటలోని మహాత్మ జ్యోతిభా పూలే విగ్రహాన్ని శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దర్శనం చేయగా ఆదివారం వేణు గోపాల్ గౌడ్ ఘటన స్థలాన్ని సందర్శించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కురిమిళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సాంబరాజు నాయకులు విక్రమ్, కొడారి అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా మృతి మానవ హక్కుల ఉద్యమానికి తీరని లోటు

నవతెలంగాణ-వరంగల్

మానవ హక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా అనారోగ్యంతో శనివారం హైదరా బాద్ నిమ్స్ హాస్పిటల్లో మతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వారి మరణం యావత్ సమాజానికి తీరనిలోటని, వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సాయిబాబా మేధావిగా, రచయితగా, మానవ హక్కుల కార్యకర్తగా పని చేశారని కొనియాడారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో ఎన్డీఏ ప్రభుత్వం అరెస్టు చేసి జైలో నిర్బంధించిందని తెలిపారు. జైలులో ఉన్నప్పుడే సాయిబాబా అనారోగ్యానికి గురయ్యారని, ప్రభుత్వం మోపిన నేరారోపణ అబద్ధమని కోర్టు తీర్పు చెప్పి నిర్దోషిగా విడుదల చేసిందన్నారు. సాయిబాబా మరణించడం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యగానే భావించాల్సి ఉంటుందన్నారు. సాయిబాబా పార్థివదేహాన్ని వైద్య విద్యార్థుల కోసం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయమన్నారు.

డీలర్‌పై దాడి.. కేసు నమోదు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాల్వపల్లి గ్రామంలో డీలర్‌పై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాల్వపల్లి గ్రామంలో సేల్స్ డీలర్ పీరీల గోవర్ధన్ మద్యం మత్తులో దబ్బగట్ల కృష్ణ అనే వ్యక్తిని, వారి కుటుంబాన్ని అసభ్యకరంగా తిట్టాడు. దెబ్బకట్ల కృష్ణ గోవర్ధన్‌ను కొట్టడంతో కింద పడిపోయాడు. గాయపరిచిన వ్యక్తి దబ్బగట్ల కృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కాగా గాయపడిన వ్యక్తి పీరీల గోవర్ధన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.

ఘనంగా దేవి నిమజ్జనం

అలరించిన కోలాట బందాలు

నవతెలంగాణ-మంగపేట

దేవి నవ రాత్రులలో భాగంగా తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలు అందుకున్న కనకదుర్గాదేవి విగ్రహాన్ని ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవాల యంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలగట్ల నరేష్‌రెడ్డి పర్య వేక్షణలో కనకదుర్గదేవి విగ్ర హాన్ని ఏర్పాటు చేసి శరన్నవ రాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు పాలక మండలి సభ్యులు వైభవంగా నిర్వహించారు. నవరాత్రులు ముగియడంతో ఆదివారం ఏటూరు నాగారం మండలం ముల్లకట్ట వంతెన వద్దకు నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నరేష్ శర్మ, కోమరగిరి సామ్రాజ్యం, కేశవరావు, సురేష్ పాలకమండలి సభ్యులు కల్లెబోయిన సురేష్, చాద మల్లయ్య పాల్గొన్నారు.



జీపీ సిబ్బందికి బట్టలు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బందికి విజయ దశమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ, బూత్ కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోని సంపత్, భాస్కర్, శ్రీనివాస్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



కొమ్మాల అంగడికి దసరా దెబ్బ

నవతెలంగాణ-గీసుగొండ

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కొమ్మాల అంగడి పేరుగాంచినది. అయితే సంవత్సరం మొత్తం మీద 52వారాలు వుండగా కొమ్మాల గ్రామానికి 20వారాలు సంత కొన సాగించే హక్కు వుంటది. టెండర్లు వేసే క్రమంలో జాప్యం జరగడంతో ఒక వారం గ్రామపంచాయితీ నిర్వ హించింది. మిగితా 19 వారాలకు రూ.43లక్షల 20 వేలు వేలం పోయింది. ప్రతి వారానికి అందాజు రూ.3లక్షలు వచ్చే అవకాశం వుంది. ఈ సారి దసరా పండుగ శనివారం కావడంతో తమ వంతుకు అంగడిబజారు రావడంతో కనీసం ఒక్క చిట్టి కూడా చింపలేదని, దీంతో రూ.2లక్షలు నష్టం వాటిల్లిందని ఆరోజు వాటాదారుల ఆవేదన వ్యక్తం చేశారు.



గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీలు వేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ కోరారు. ఈ కమిటీల్లో పని చేసే వారు ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా పని చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, యూత్ సభ్యులు ఉండేలా గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కన్వీనర్లు, గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కలిసి సమిష్టి నిర్ణయంతో కమిటీలను నిర్వహించాలని పేర్కొన్నారు. నేడు మధ్యాహ్నం 12 గంటలకు, 33 గ్రామాల అధ్యక్షులు కమిటీలు వేసి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పంపవలసిందిగా ఆయన సూచించారు.

ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి, శాంభవి మాతతో పాటు ఆయా గ్రామాలలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు కన్నుల పండుగగా సాగాయి. గంగమ్మ ఒడిలో దుర్గమ్మను నిమజ్జనం చేశారు. ఆలయ అర్చకులు బివిఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో ఉద్వాసన పూజ జరిపి అబభ్రుత స్నానం జరిపి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, మహదాశీర్వచనం చేశారు. అనంతరం పల్లకి సేవ సాగింది. ఆలయం చుట్టూ అమ్మవారిని పలికిలో ఊరేగించి పంచలోహ మూర్తికి ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం అమ్మవారిని గ్రామ వీధుల గుండా నిమజ్జనం కొరకు ఊరేగించారు. మహిళలు కోలాట నత్యాలతో అమ్మ వారిని శోభ యాత్ర సాగింది. ఈ శోభ యాత్ర లో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ రమేష్, ఎడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. శాంభవి మాత యూత్ ఆధ్వర్యంలో సాయినా కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారం రాము , మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, న్యాయవాది రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయం, అక్కల్ చెడ, లింగాపురం, ఎల్లాయ గూడెం, మాధవ నగర్ కాలనీ గ్రామాలలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం దుర్గాదేవి అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రి లు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా చివరి రోజైన ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారి చీరలకు నిర్వాహకులు వేలంపాటలను నిర్వహించారు. అనంతరం గ్రామాలలో దుర్గాదేవి అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించుకుంటూ తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. దీంతో గ్రామాలలో సందడి వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి నిర్వాహకులు కంకల రాజు, మహమ్మద్ ఖయాజ్, సంకెళ్ల శ్రీకాంత్, ఈర్ల ప్రశాంత్, కొత్త శ్రీకాంత్, పెద్దమ్మల సతీష్, బోనగిరి ప్రశాంత్, ప్రకాష్, మంచోజు మనోజ్ కుమార్, వెంకటేశ్వర్లు, రూపిక శ్రావణ్ కుమార్, గ్రామస్తులు, మహిళలు, యువతి, యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం అక్టోబర్ 14, 2024 www.navatelangana.com

పరకాల ఏఎంసీ డైరెక్టర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-పరకాల

మున్సిపాలిటీ పరిధిలోని పరకాల పట్టణ పరిధి సీఎస్ఐ సెంట్ పాల్స్ చర్చి కమిటీ ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన బొమ్మకంటి రుద్రమదేవిని ఫాస్ట్రేట్ చైర్మన్(అయ్యగారు) వై జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాస్ట్రేట్ కమిటీ కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శు



భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి మాట్లాడుతూ పరకాల వ్యవసాయ మార్కెట్ అభివద్ధి కోసం రైతుల సహకారంతో తన సాయశక్తుల కషి చేస్తూ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. కార్యక్రమంలో సిఎస్ఐ సెంట్ పాల్స్ చర్చ్ ఫాదర్ వై. జాన్ ప్రమీల అమ్మ, గ్రూప్ సెక్రటరీ బొచ్చు జాన్సన్, డి. సైమన్ జాయ్, కమిటీ సభ్యులు దొమ్మటి బాబురావు, ఓ. ప్రేమ్ కుమార్, ఎం.కమలాకర్, ఆకునూరి పుష్ప, బొచ్చు స్వర్ణ దిలీప్, భాగ్య నాగరాజ్, సువర్ణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-శాయంపేట

రోడ్డుపై దొరికిన సెల్ ఫోను మానవతా దక్పథంతో బాధితుడికి అప్పగించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించగా పోలీసులు పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అప్పగించిన సంఘటన ఆది వారం చోటు చేసుకుంది. మండలంలోని మైలారం గ్రామా నికి చెందిన ఆటో డ్రైవర్ అరికిళ్ల సురేష్‌కు పరకాల-హను మకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట మూలమలుపులు కేజీబీవీ గురుకుల పాఠశాల సమీపంలో స్మార్ట్ ఫోన్ దొరికింది. దీంతో సురేష్ ఫోను బాధితుడికి అప్పగించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రామ్ నాయక్‌కు అప్పగించాడు. ఫోన్ నెంబర్ ద్వారా పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన దార బిక్షపతి ఫోన్‌గా గుర్తించారు. బాధితుడికి సమాచారం అందించి స్థానిక పోలీస్‌స్టేషన్లో అతని ఫోనును అతనికి అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్ అందించిన సురేష్ కు, పోలీసులకు బిక్షపతి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. దొరికిన స్మార్ట్ ఫోన్ అప్పగించిన సురేష్ ఎస్ఐ ప్రమోద్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాంనాయక్ అభినందించారు.

'సిరికొండ' హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

పిఎస్‌సిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హయాంలోనే భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ



మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నిమ్మల మహేందర్, పోతు రమణారెడ్డి, ఎస్కే గౌస్, పోడిశెట్టి గణేష్, కొత్తగట్టు సాయి, పల్లెబోయిన సారయ్య, మార్క సుదర్శన్, కుమారస్వామి, జాలిగపు అశోక్, ఎండీ రాజమహమ్మద్, మేరగుత్తి కర్ణాకర్, సిరికొండ అభిమానులు పాల్గొన్నారు.

రజక విద్యభవన్ ప్రారంభం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

10, 31వ డివిజన్‌లో రజక విద్యాభవన్‌కు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 10, 31వ డివిజన్‌లో వీరనారి చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద కోటి రూపాయల నిధులతో నిర్మాణం చేస్తున్న రజక విద్యాభవన్‌కు వరంగల్



పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్. కుమార్ యాదవ్, అన్వేశ్వరపు సురేందర్, తెలంగాణా హై కోర్టు జడ్జి, కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చీకటి ఆనంద్ సత్తు రమేష్, ఎల్లయ్య.చీకటి వీరస్వామి, మిర్జా అజీజుల్లా బేగ్, కే. కష్ణ, మంద రాకేశ్, ఏ.ఈ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలను బంద్ చేస్తే చర్యలు

కేయూ రిజిస్టర్ మల్లారెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయాల పరిధిలోని ప్రైవేటు కళాశాలలు నిరవధికంగా బంద్ చేస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో కళాశాలలను సెలవుల తరువాత అక్టోబర్ 14వ తేదీ నుంచి బంద్ చేస్తామని వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా రిజిస్ట్రార్ ఈ ప్రకటన విడుదల చేశారు. కళాశాలలు నిరవధిక బంద్ ప్రభావం డిగ్రీ ఒకటవ, మూడో, ఐదో సెమిస్టర్ తరగతుల పీజీ ఒకటో, మూడో సెమిస్టర్ తరగతుల పరీక్షలపై ప్రభావం ఉంటుందని తెలిపారు. 14వ తేదీ నుంచి చేపట్టే నిరవధిక బంద్‌ను విరమించుకోవాలని కోరారు.

ఆర్ట్స్ కళాశాల ఒప్పంద అధ్యాపకుడు గుండెపోటుతో మృతి


నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని వాణిజ్య శాస్త్ర విభాగం లో ఒప్పంద అధ్యాపకునిగా, న్యాయ శాస్త్రం హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్. సావుల సురేష్ ఆదివారం ఉదయం గుండెపోటుతో హనుమకొండలోని తన ఇంట్లో మృతి చెందారు. ఆయన మృతి పట్ల కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సురేష్ మృతి పట్ల కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అరికిళ్ల కుమార్, మామిడిపల్లి మానసలు ఇటీవల జరిగిన డీఎస్సీ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి, స్కూల్ టీచర్‌గా ఎంపికయ్యారు. ఆది వారం వీరిని మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ



మామిడిపల్లి సాంబయ్య పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరుణ, సాగర్, సంపత్, కిషన్, చేరాలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడు

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి విజన్ ఉన్న నాయకుడని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీరమైన విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా నూతనంగా యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. హైడ్రా. మూసి ప్రక్షాళన, యంగ్ ఇండియా సమీకత గురుకుల పాఠశాలల పట్ల విజన్ ఉన్న నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో ఆయుధ పూజ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విజయదశమి పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అతిథిగా హాజరయ్యారు. అనంతరం కార్యాలయం ఆవరణలోని శమీ వక్షానికి పూజలు చేసి అధికారులు, సిబ్బందికి శమీపత్రాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. చివరగా పోలీస్ కమిషనర్ యటి విభాగంలో పోలీస్ కమిషనర్ పూజలు



నిర్వహించారు.ఈ కార్యక్రమం వెస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్,ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్, అనంతయ్య, సురేంద్ర,, ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి,ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

విజయదశమి పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జమ్మి చెట్టుకు పూజ చేసి అనంతరం భూదేవి శ్రీదేవి వద్ద దసరా వేడుకలను నిర్వహించుకున్నారు. జమ్మి ఆకుని ఒకరికి ఒకరు ఇచ్చి అలాయ్ బలయ్ తీసుకున్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో, సిఐ పులి రమేష్ ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు నిర్వహించి ఆయుధపూజ చేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై గోదావరి రాజకుమార్ ఆయుధపూజ చేశారు. సాయంత్రం బస్టాండ్ కూడాలి వద్ద రావనవద కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పిల్లలతో సహా ఆనందం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాజీపేట ఏసీపీ తిరుమల్ ఆధ్వర్యంలో, సీఐ పులి రమేష్, ఎస్సైగోదరి రాజకుమార్, వంగర ఎస్సై దివ్య



తదితరులు ఉన్నారు.

దామెర : మండలంలోని ఆయా గ్రామాలలో దసరా పండుగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు దామెర, ఊరుగొండ, వెంకటాపూర్, సింగరాజు పల్లి, పసరుగొండ , పులుకుర్తి, సీతారాం పురం, ఒగ్లాపూర్, దుర్గంపేట మొదలైన అన్ని గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాలతో జరుపుకున్నారు .ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ కొంక అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

హసన్‌పర్తి : హసన్‌పర్తి మండలం మునిపల్లి గ్రామంలో దసరా పర్వదినం సందర్భంగా గ్రామ బొడ్రాయి దగ్గర గ్రామ ప్రజలు జమ్మి పూజ చేసి దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ ప్రజల జీవితంలో పూర్తి ఆనందాన్ని, విజయాన్ని అందించాలని, పాడి పంటలతో ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తుల నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు నద్దునూరి కిషన్, బత్తుల రాజేందర్, మహిళా సంఘం నాయకులు కష్ణవేణి, ఐలమ్మ, బత్తుల ఎల్లమ్మ,వేంకటమ్మ పాల్గొన్నారు.

ఘనంగా రావణ వధ ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలో దసరా ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. శాయంపేట గ్రామంలోని బిసి కాలనీ మైదానంలో కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు ఆధ్వర్యంలో రావణ వద కార్యక్రమాన్ని నిర్వహించారు. 30ఫీట్ల ఎత్తుతో రావణ ప్రతిమను ఏర్పాటు చేయగా, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ బాణాసంచా అందించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవిపాల్ పాల్గొని ప్రారంభించారు. చెడుపై జరిగిన పోరాటంలో



మంచి గెలుపు సాధించిందని, దానికి ప్రతికే దసరా ఉత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పురవీధులలో ఊరేగిన మత్స్యగిరిశుడు

దసరా ఉత్సవాలను పురస్కరించుకుని శాయంపేట గ్రామంలో శ్రీ మత్స్యగిరి స్వామి ఉత్సవ మూర్తులను నూతనంగా తయారు చేసిన రథంపై డప్పు చప్పుల నడుమ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. దళిత కాలనీలోని జమ్మి చెట్టు వద్దకు తీసుకెళ్లి ఆలయ అర్చకులు ఆరుట్ల కష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కంకణాలు, జమ్మి ఆకులను పంపిణీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై ప్రమోద్ కుమార్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి, గట్ల భగవాన్ రెడ్డి, రాజారాం రెడ్డి, పాడి సమ్మిరెడ్డి, వంగాల పరమేశ్వర్, వినుకొండ శంకరాచారి, మామిడి భరత్, రాము, మధుసూదన్, రమేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు

బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటూనే, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో రాజ మల్లాజి, జిల్లెపల్లి సమ్మయ్య, పెంచికలపేటలో మందపెల్లి చిరంజీవి, హౌజుబుజుర్గులో నీలం స్రవంతి, తిరుమలగిరిలో కాట్రేవుల సాంబమూర్తి ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందారు. మృతి చెందిన



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శి లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమార్‌స్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ అంకూష్, మాజీ సర్పంచ్లు వంగాల స్వాతి భగవన్‌రెడ్డి, కమల రాజేశ్వరరావు, షేక్ రజీయ బీ హుస్సేన్, మచ్చిక యాదగిరి, గుడెప్పహాడ్ మాజీ డైరెక్టర్ నిమ్మల బిక్షపతి, నాయకులు బాలకృష్ణ, షేక్ బాజీ,పెండల బిక్షపతి, దోడ్డిపాక రాజు, రజాక్, యాకుబ్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో దసరా పర్వదినం సందర్భంగా గ్రామ బొడ్రాయి దగ్గర జమ్మిపూజ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాతోత్ శ్రీనివాస్‌నాయక్, టౌన్ అధ్యక్షుడు కూసం రామచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు సునీల్ రావు, దారం పూర్ణచందర్‌తో పాటు స్థానిక



కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దసరా పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన రావణావధ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మహిళా నాయకురాలు తొర్రి పద్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తొర్రి కుమారస్వామి, బూత్ కన్వీనర్ ధోని సంపత్, మాసాని భాస్కర్, ముంద రాజు, మాసాని బిక్షపతి, మంకాల శ్రీనివాస్, ఉడుతల సంతోష్, అక్కల అనిల్, గుండా రవి, పులి ప్రవీణ్, అన్నం మహేష్, మాసాని నిరంజన్, రవీ, రాములు, చంద్రమౌళి, హేమ రాజు, గాలి స్వామి, హేమ దేవేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆయుధ పూజలో పాల్గొన్న మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

దసరా పండుగ సందర్భంగా ములుగు జిల్లా అధికారిక పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రత సిబ్బంది ఆయుధాలకు సిబ్బందితో కలిసి పూజలు నిర్వహించారు. తదనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

మంగపేట : విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో ఆయుధ పూజ చేశారు. శనివారం ఉదయం పోలీస్



స్టేషన్ పరిసరాలను శుభ్ర పరచి ఆయుధాలను క్రమపద్ధతిలో పేర్చారు. వత్తి నిర్వహణలో పోలీసు కుటుంబాలకు సకల శుభాలను, విజయాలను చేకూర్చాలని కోరుతూ ఆయుధ పూజను చేశారు.

తాడ్వాయి : మండలంలో అన్ని గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శనివారం తాడ్వాయి పోలీస్ స్టేషన్లో విజయదశమి వేడుకలను పోలీస్ సిబ్బందితో కలిసి జరుపుకున్నారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం ఆయుధాలపై పురోహితులు వేదమంత్రాలతో పూజించి ఇచ్చిన అక్షింతలను చల్లారు. ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ దసరా వేడుకల సందర్భంగా ఆయుధ పూజ ఘనంగా నిర్వహించామని, దుర్గామాత ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.

20న అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 20న నర్సంపేటలో నిర్వహించనున్న ఆరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ పీ.జగదీశ్వర్ కోరారు. ఆదివారం పట్టణంలోని పాకాల రోడ్డు కూడలిలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ కళ, కళ కోసం కాదని అది ముమ్మాటికి ప్రజల హక్కుల కోసం గొంతెత్తి చైతన్యవంతం చేసిన పాట, ఆట అన్నారు. ప్రజా కళలు ప్రజా సంస్కృతి నిశించి పోతుందని వీటి కోసం పెట్టుదారులు, సామ్రాజ్యవాదులు ప్రేరిపిస్తున్న విష సంస్కృతిని ప్రజల మెదల్లో నాట్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విష సంస్కృతిని వీడేందుకు అరుణోదయ సాంస్కృతిక సమైక్య పాటుపడడం అభినందనీయమన్నారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సాంబరాతి మల్లేషం, బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు సోల్తి సారయ్య, టీజేఎస్ నాయ కులు సోల్లి సాయికుమార్, సీపీఐ ఎంఎల్ నూడె మోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలగంటి రాజేందర్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య, జిల్లా కన్వీనర్, ఇట్టబోయిన రవి, అఖిల భారత, రైతు కూలి సంఘం డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బోగి సారంగపాణి, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క పాల్గొన్నారు.

ప్రీతంను కలిసిన ఎస్సీ సెల్ రాష్ట్ర విభాగం

నవతెలంగాణ-పర్వతగిరి

హన్మకొండలోని ఓ ప్రవేట్ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరాగారి ప్రీతంను ఆదివారం ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా



చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దబ్బెట రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేరుపురి చిరంజీవి కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వేదజ్యోతిష వాస్తు పండితులు శ్రవణ్ శాస్త్రికి సన్మానం

నవతెలంగాణ- నెక్కొండ

వరంగల్ జిల్లా నెక్కొండలో ఆదివారం ప్రముఖ వేద జ్యోతిష వాస్తు పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు కుటుంబ సమేతంగా సన్మానం చేశారు. ఇటీవల తమిళనాడులోని తిరువన్నామలైలో ఉత్తమ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ అవార్డు అందుకున్న శ్రవణ్‌శాస్త్రిని చిన్ననాటి మిత్రులు శాలువా కప్పి సత్కరించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో ఇంటర్నేషనల్ వేదిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్



అవార్డును, అంతకుముందు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగిన సదస్సులో జ్యోతిష వాస్తు బ్రహ్మ బిరుదును అందుకోవడం ఈ ప్రాంతానికి గర్వకారణమని నెక్కొండ రామాలయంలో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రశంసించారు. కొంతకాలంగా వేద జ్యోతిషవాస్తు రంగాలలో రాణిస్తున్న శ్రవణ్‌శాస్త్రి రంగాలలో నిషిత పరిశీలన చేసి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అవార్డులు అందుకున్న చిన్ననాటి మిత్రుడు శ్రవణ్ శాస్త్రిని నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము దంపతులు, బార్ అసోసియేషన్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ దంపతులు, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ నాయకులు తాటిపెళ్లి శివకుమార్ దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు గన్ను సత్యం దంపతులు తదితరులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు బివిఎస్ శాస్త్రి, శ్రీసీతారామంజనేయ స్వామి దేవాలయం అర్చకులు గోపాలకష్ణమూర్తి శర్మ, ఆలయ కమిటీ డైరెక్టర్ కొత్తకొండ గణేష్, శ్రీరామలింగేశ్వర సేవా సమితి అధ్యక్షులు డింగరి శేషపవన్కుమారా చార్యులు, మార్త లక్ష్మణ్, గుండం రాజు, మూడిదేని కమలాకర్, ఐలా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా మృతి మానవ హక్కుల ఉద్యమానికి తీరని లోటు

నవతెలంగాణ-వరంగల్

మానవ హక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా అనారోగ్యంతో శనివారం హైదరా బాద్ నిమ్స్ హాస్పిటల్లో మతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వారి మరణం యావత్ సమాజానికి తీరనిలోటని, వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సాయిబాబా మేధావిగా, రచయితగా ,మానవ హక్కుల కార్యకర్తగా, ఉద్య మకారుడుగా అంకితభావంతో పని చేశారని కొనియాడారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో ఎన్డీఏ ప్రభుత్వం అరెస్టు చేసి నాగపూర్ జైల్లో10ఏండ్లు నిర్బంధించిందని తెలిపారు. జైలులో ఉన్నప్పుడే సాయిబాబా అనారోగ్యానికి గురయ్యారని,ప్రభుత్వం మోపిన నేరారోపన అబద్ధమని కోర్టు తీర్పు చెప్పి నిర్దోషిగా విడుదల చేసిందన్నారు. అనారోగ్యంతో సాయిబాబా మరణించడం ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యగానే భావించాల్సి ఉంటుందన్నారు. సాయిబాబా పార్థివదేహాన్ని వైద్య విద్యార్థుల కోసం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయమన్నారు.

మాదిగలపై కుల వివక్ష తగదు

ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మాదిగలపై కుల వివక్ష తగదని ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఉప్పర పల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా మాదిగల పై కుల వివక్షత



కొనసాగుతూ వస్తుందన్నారు.గ్రామంలో ఉన్న మాదిగల ఇళ్లల్లోకి రెడ్డి కులస్తులు వచ్చి ఇళ్లలోకి చొరబడి మహిళలను, యువకులను కులం పేరుతో తిట్టడమే కాకుండా దాడి చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. గ్రామంలోని కట్కూరి రాజిరెడ్డి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే శ్రీనివాస్‌రెడ్డి, దొనకొండ కర్నాకర్‌రెడ్డిల ఆగడాలు గ్రామంలో విచ్చలవిడిగా చెలరేగి పోతున్నాయన్నారు. గతంలో వీరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఉన్నప్పటికీ చైతన్యవంతమైన ప్రశ్నించేతత్వం ఉన్న మాదిగలపై కులం పేరుతో దూషించడమే కాకుండా ప్రత్యక్షంగా దాడులు చేయడం దారుణమన్నారు. ఈ విషయంపై పోలీసు అధికారులు గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి దాడులు అరికట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిన్నపెల్లి రవి మాదిగ, చిలపాక యాకన్న, చిలపాక మొగిలి, బరుపట్ల వీరేశం, బొమ్మెర నరేందర్, చిలపాక బాబు, మంద చేరాలు, నవిండ్ల కొమ్మాలు, నవిండ్ల అనిల్ గూడేల్లి రాజు, కట్ల రాము, నవిండ్ల ప్రవీణ్, నవిండ్ల నవీన్ పాల్గొన్నారు.



ముగిసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. శాయంపేటలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఎస్సై ప్రమోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ, చండీ హెూమం నిర్వహించారు.అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై విగ్రహాన్ని ప్రతిష్ఠించి గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక దేవుని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు. ఎస్ పి టి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహాన్ని స్థానిక తాళ్లకుంట చెరువులో నిమజ్జనం చేశారు.

టీయూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ నియామకం

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ ఉద్యకారుల ఫోరమ్ (టీయూఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ముడితనపెల్లి ప్రభాకర్ ను నియమించినట్లు టీయూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో టీయూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్‌కు, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణకు, రాష్ట్ర కమిటీ నాయకులకు జిల్లా నాయకులకు, నాయకురాళ్లకు ఈ సందర్భంగా ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉద్యమకారులందరిని కలుపుకుని ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు, ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధిగా అయిబోద్దిన్ నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్య మకారుల రాష్ట్ర నాయకులుగా కొనసాగుతున్న అయిబోద్దీన్ తెలం గాణ ఉద్యమ కారుల రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఫోరం చైర్మన్ చీమల శ్రీనివాస్ నియమించినట్టు ఒక ప్రకటన తెలిపారు. గత కొన్ని సంవ త్సరాలుగా తెలంగాణ రాక ముందు తెలంగాణ కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన అతనిని గుర్తించి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినట్లు అయిబోద్దిన్ తెలిపారు తనకు ఈపదవీ రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

అజ్మీరా బాలాజీకి సన్మానం..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



యూనియన్ పబ్లిక్ సర్వీక్ కమిషన్ నిర్వహించిన అసిస్టెంట్ డైరెక్టర్ కార్పొరేట్ లా ఉద్యోగానికి పరీక్ష, ఇంటర్వ్యూ లో విజయం సాధించి దేశ వ్యాప్తంగా పదకొండు మందికి ఉద్యోగాలు వస్తే తెలంగాణ రాష్ట్రం నుంచి అజ్మీరా బాలాజీ మాత్రమే ఉద్యోగం సాధించారు. ఈసందర్భంగా లంబడి తండా న్యూ మాజీ గ్రామ సర్పంచ్ గుగులోతు మాన్ సింగ్ జ్యోతి ఆధ్వర్యంలో సన్మానించారు. మారుమూల గిరిజన తండా లోని ఒక చిన్న రైతు కుటుంబంలో నుంచి ఇంత గొప్ప ఉద్యోగం సాధించటం మా యొక్క తండాకు పేరు తీసుకొచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా ఎంపికైన గూగులోత్ శ్రీకాంత్‌ను సన్మానించారు. అజ్మీరా బాలాజీ ని ఆదర్శంగా తీసుకోని తండాలోని ప్రతి విద్యార్థి కష్ట పడి చదివి ఉద్యోగాలను సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య గోపి నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీరా జైపాల్, తండా నాయకుడు అజ్మీరా గద్దర్, అజ్మీర జవహర్‌లాల్, వాంకుడొత్ గోపి నాయక్, ఆర్ఎంపి డాక్టర్లు కుమార్, గుగులోత్ రాజన్న నెహ్రూ నవీన్ రవీందర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్ చందర్ దినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జర్నలిస్టు, సీనియర్ న్యాయవాది, టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్(64) ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం పొందిన విషయం అందరికీ తెలిసిందే. కాగా, ఆదివారం మహబూబాబాద్ పట్టణంలో దినకర్మ కార్యక్రమం జరుగగా ఈకార్యక్రమంలో సీఎం అడ్వయిజర్ వేం నరేందర్ రెడ్డి, మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు డాక్టర్ రామచంద్రునాయక్, మురళీ నాయక్‌లతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ఉదయ్ చందర్ చిత్రపటం వద్ద పూలు వేసి నివాళలర్పించారు

చెడుపై మంచి గెలుపే విజయ దశమి..

నవతెలంగాణ-మల్హర్ రావు

విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగకు శనివారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో సందర్శకులతో సందడి నెలకొంది.కుటుంబం సమేతంగా ప్రజలు జమ్మిచెట్లకు పూజలు నిర్వహించి, జమ్మి ఆకులతో అలాయ్‌బలాయ్ అన్న అనుభూతిని పంచుకున్నారు.చెడుపై మంచి గెలిచిన రోజునే విజయదశమి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రుద్రారం గ్రామ ప్రజలు ఐక్యమత్యంతో ఉండి గ్రామ అభివద్ధికి సహకరించాలని, ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు తోపాటు మండల ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు..

నవతెలంగాణ-చిట్యాల:

విజయదశమి దసరా వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని శనివారం వివిధ గ్రామాల్లో విజయదశమి ఉత్సవాలను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని చింతలపల్లి, వెంకటరావుపల్లి, చిట్యాల గ్రామాల్లో వేర్వేరుగా విజయదశమి ఉత్సవాల్లో స్థానిక సీఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రవణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా జమ్మి చెట్టుకు పూజ కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధికంగా పాల్గొని జమ్మి పత్రిని పంపిణీ చేశారు అనంతరం విజయదశమి సంబరాలు జరుపుకున్నారు

టేకుమట్ల:

టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో విజయదశమి వేడుకలు పంగిడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కష్టారెడ్డి ఆధ్వర్యంలో దసరా, విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భూలక్ష్మి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జమ్మి చెట్టు ఆకులను బంగారంగా భావిస్తూ పెద్దల చేతిలో పెట్టి ఆశీస్సులు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

నవతెలంగాణ-మల్హర్ రావు



విజయదశమి ఉత్సవాలు పురస్క రించుకుని శనివారం మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో ఏకె47, రైఫిల్, తదితర ఆయుధాలకు ఆయుధ పూజ నిర్వహిఁచారు. మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకొన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎడ్లపల్లి షిర్డీ సాయిబాబా ఆలయంలో మహాసమాధి..

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలో ఎడ్లపల్లి గ్రామంలోని షీర్డీ సాయిబాబా ఆలయంలో విజయదశమి సందర్భంగా బాబా మహాసమాధి (పుణ్య తిథి)ని శనివారం సాయి సందర్శకులు, గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. బాబాకు ప్రత్యేక పూజలు, పంచామతాభిషేకం నిర్వహించి, కుంకుమార్చన నిర్వహించారు. బాబాకు ఇష్టమైన ప్రసాదాలను సందర్శకులకు పంపిణీ చేశారు. అనంతరం సాయిబాబా పుష్ప సమాధి కార్యక్రమాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఎడ్లపల్లి గ్రామంలో షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణం సాయి నామస్మరణలతో మార్మోగిపోయింది.

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి
మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



యావత్ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. శనివారం విజయదశమి పండుగ పురస్కరించుకుని కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో దత్తాత్రేయ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మంథని, భూపాలపల్లి, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల ప్రజల తోపాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఐష్టఐశ్వర్యాలతో ఉండాలని దత్తాత్రేయ స్వామిని వేడుకున్నట్లుగా తెలిపారు. దత్తాత్రేయ ఆశీర్వాదం ప్రజలపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

దసరా వేడుకల్లో 'మున్సిపల్' నిర్లక్ష్యం..!

ఏర్పాట్లు చేయడంలో విఫలం
అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు
వీవీఐపీ పాస్‌లునా.. అనుమతించని వైనం..
ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు, మహిళలు
అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన దసరా వేడుకలలో మున్సిపల్ అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహించారు. వీక్షణకు వచ్చే ప్రజలకు అనుగుణంగా ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. దీంతో పిల్లా పాపలతో మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వర్షం కారణంగా బురదమయం కావడంతో పాటు, వీవీఐపీ కుర్చీలు తడవడం ప్రోగ్రాం నిర్వహణ సరిగా లేకపోవడం అటు పాలకవర్గం, మున్సిపల్ అధికారుల తీరు, ఇటు పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించడంతో ఎమ్మెల్యే జీఎస్ఆర్ అసహనం వ్యక్తం చేశారు. మరోసారి ఇలా జరగకుండా చూడాలని అధికారులను పాలకులను హెచ్చరించారు.

పురాతన ఆచారం ప్రకారం అధర్మంపై ధర్మం గెలిచింద డానికి ప్రతీకగా విజయదశమి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో బాగానే శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ స్టేడియంలో భూపాలపల్లి మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు శమీ, ఆయుధ పూజలు నిర్వహించి, చెడుపై మంచి ఎప్పుడు విజయం సాధిస్తుందని మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక ప్రజలు జిల్లా కేంద్రంలోని భూ లక్ష్మీ వద్ద జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి, జమ్మీ ఆకును చేతబూని తనకు ఇష్టం ఉన్నవారి చేతుల్లో పెట్టి అలాయ్ బలాయ్ తీసుకున్నారు. శనివారం సాయంత్రం కొద్దిసేపు వర్షం కురువడంతో ఆటంకం ఎదురయింది. అంబేద్కర్ స్టేడియంలో జరిగిన దసరా వేడుకలు సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 8 గంటలకు ఆలస్యంగా ప్రారంభమ య్యాయి. దసరా వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దులు ముఖ్య అతిథిగా హజరయ్యారు.

ఏర్పాట్లు చేయడంలో విఫలం..

రాజుల సొమ్ము రాళ్లపాలు అనే చందంగా మారింది. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన దసరా ఉత్సవాలలో ఏర్పాట్లు చేయడంలో పాలకులు అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. బతుకమ్మ, దసరా వేడుకలను పురస్కరించుకొని మున్సిపాలిటీ నుండి రూ.30 లక్ష ల ప్రజల సొమ్ము ను ఖర్చు పెడుతున్నప్పటికీ వర్షం ఉందన్న విషయాన్ని కూడా పాలకులు గమనించకుండా ఏర్పాట్లను చేశారు. స్టేజి ఆవరణం ముందు వీవీఐపీ, వీఐపీ గ్యాలరీ లో ప్రత్యేక కుర్చీలను ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం వర్షం రావడంతో కుర్చీలు తడిచి కూర్చోలేని స్థితిని తెచ్చాయి. దీంతో ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో సహా మామూలు కుర్చీలలో కూర్చొని వీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే సభ నిర్వహణ అస్తవ్యస్తంగా కొనసాగింది. ప్రోటోకాల్ పాటించ కుండా పాలకులతో పాటు అధికార పార్టీ నాయకులు వ్యవ హరించిన తీరు పై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన దసరా వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అల రించాయి. యాంకర్ గా ప్రియా వ్యవహరించగా యూట్యూబ్ ఫేమ్ సింగర్స్ శిరీష, నక్క శ్రీకాంత్, నాగలక్ష్మి బందం పాడిన ఫోక్ పాటలు, యూట్యూబ్ ఫేమ్ నటులు సుమన్, రవళీల బందం వేసినా నాటకాలు, మిమిక్రీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన సోలో నత్యాలు, భరత నాట్యం, కూచిపూడి నాట్యాలు అలరించాయి. సింగర్ శిరీష పాడిన బతుకమ్మ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



పోలీసుల అత్యుత్సాహం..

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన రావణసుర వధ కార్యక్రమం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆధ్వర్యంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుదాకర్, రమేష్, సంధ్యారాణి లు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినప్పటికీ కొందరు ట్రేయిని పోలీస్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మహిళలకు, చిన్నారులకు ఎలాంటి ఆటంకం జరగకుండా చూడాల్సిన బాధ్యతను మరిచి కేవలం కౌన్సిలర్లు, అధికార పార్టీ చోటామోటా నాయకులు చెప్పిన వారిని అనుమతిస్తూ, వీవీఐపీ, వీఐపీ పాస్‌లు ఉన్నప్పటికీ లోపలికి అనుమతించకపోగా నిలబడిన మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

ఘనంగా రావణసుర వధ..

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన దసరా వేడుకలు అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 40ఫీట్ల రావణుడి విగ్రహానికి కడుపులో, తలలో భారీ బాణాసంచా ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దులు రావణసుర విగ్రహానికి నిప్పంటించారు.

భూపాలపల్లి అభివృద్ధికి ప్రత్యేక కృషి..

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. శనివారం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన దసరా వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రజలు బంధువులు, మిత్రులను ఇంటికి పిలుపించుకోని అత్యంత వైభవంగా నిర్వహంచుకునే వేడుక దసరా, బతుకమ్మ పండుగలన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తన శాయ శక్తులా కృషి చేస్తానని. అక్రమార్కుల ఆక్రమణకు గురైన భూములను విడిపించి మున్సిపాలీటీ ఆదాయన్ని పెంచుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ప్రతివార్డులో బతుకమ్మ విగ్రహలు ఏర్పాటు చేస్తానని హమీ ఇచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలంలో గల గాంధీనగర్ లో రూ.178 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల నిర్మాణాన్ని ఇటీవలే శంఖుస్థాపన చేశామన్నారు. అదేవిదంగా రూ.400 కోట్లతో రింగ్ రోడ్డు. రూ.12.50 కోట్లతో కోటంచ ఆలయ నిర్మాణం, రూ. 60 కోట్లతో కోటంచకు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. నియోకవర్గంలోని పాండవుల గుట్ట, నాపాక దేవాలయం, గణప సముద్రం తదితర పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రానికి రూ.50 కోట్లు కావాలని ప్రాతిపాదనలు పంపామని, వీలైనంత త్వరలోనే వాటిని అభివృద్ధి చేస్తానన్నారు. రూ.32 లక్షలతో మున్సిపాలీటీ పరిధిలో వాటర్ ట్యాంకులు నిర్మించానని, పార్టీలకతీతంగా భూపాలపల్లి అభివృద్ధి చేస్తానన్నారు. సీఎస్సార్, డీఎమ్ఎఫ్టీ నిధులు ఇక్కడే ఖర్చు చేయాలని సీఎంను కోరడం జరిగిందన్నారు. సింగరేణి ఏరియా ఆస్పత్రిలో రూ.1.50 కోట్లతో సిటీ స్కాన్ ఏర్పాటు చేశానని, అదేవిధంగా జిల్లా ఆసుపత్రికి అతి త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తీసుకువస్తానన్నారు. ఈనెల 19న వైద్య ఆరోగ్య శాఖామంత్రి వస్తున్నాడని, పలు అభివృద్ధి పనులనకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎస్. వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విజయదశమి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-గణపురం

మండలంలోని 17 గ్రామాలలో విజయదశమి దసరా వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బుద్దారం. చేల్పూర్ గ్రామాలలో జరిగిన విజయదశమి వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజర య్యారు. ఎమ్మెల్యే స్వగ్రామం బుద్ధారం గ్రామంలోని భూలక్ష్మి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం చెల్పూర్ గ్రామంలో జరిగిన విజయదశమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈసంబరాలు చివరి రోజుకి చేరుకోగానే అందరికీ గుర్తుకొచ్చేది జమ్మిచెట్టు అని, దసరా సాయంత్రం వేళ జమ్మి చెట్టుని కొట్టి ఆచెట్టు ఆకులను బంగారంగా భావిస్తూ పెద్దల చేతిలో పెట్టి ఆశీస్సులు తీసుకుంటారన్నారు. చెట్లను దైవంగా పూజించి కోల్చుకోవడమే హైందవ సంస్కతిలో తరచూ కనిపిస్తుందన్నారు. ఈదసరా రోజుకు జమ్మి చెట్టుకి మధ్య అనుబంధాన్ని వివరించే సందర్భాలు చాలానే ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యూఈఈయూ పోరాట ఫలితమే అన్ మ్యాన్ కార్మికుల వేతనాల పెంపు..

టీజీ యూఈఈయూ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మొత్కూరి కోటి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



యూఈఈయూ పోరాట ఫలితమే అన్ మ్యాన్ కార్మికుల వేతనాల పెంపు జరిగిందని టీజీ యూఈ ఈయూ (సీఐటీయూ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరి కోటి తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్పీడీసీఎల్ పరిధిలో 1600 మంది అన్‌మ్యాన్ ఉద్యోగులు యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దశల వారిగా పోరాటాలు నిర్వహించడం జరిగిందని. ఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, సీఎండీకి మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరాపార్క్ వద్ద ఒకరోజు దీక్ష నిర్వహించామని, ప్రజాభవన్‌లో ఐఏఎస్ అధికారికి విద్యుత్ కార్మికుల సమస్యలపై మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. దశల వారీగా పోరాట ఫలితంగానే అన్‌మ్యాన్ వర్కర్లకు కొంతమేర జీతాలు పెరగడం సంతోషమని, గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులరైజ్ చేస్తామని, కొంతమందిని మాత్రమే ఆర్టిజన్లుగా గుర్తించడం జరిగిందని, అన్‌మ్యాన్ వర్కర్స్‌ను విస్మరించడం జరిగిందన్నారు. వీరు కూడా రెగ్యులర్ ఎంప్లాయిస్‌తో సమానంగా పనిచేస్తున్నప్పటికిని, ఈపీఎఫ్, ఈఎస్ఐ లేదని, వీరిని ఆర్టిజన్లుగా గుర్తించలేకపోయారని, శాశ్వత ఉద్యోగులు చేస్తున్న పని చేస్తున్నారని, వారిని రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులర్ అయ్యేంతవరకు ఇదే ఐక్యమత్యంతో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. అన్‌మ్యాన్ కార్మికుల స్కిల్ వేతనాల పెంపుదలకు కృషిచేసిన ప్రభు త్వానికి యాజ మాన్యానికి, ఎస్పీ డీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డికి యూనైటెడ్ ఎలక్ట్రి సిటీ ఎంప్లాయిస్ యూని యన్, అన్‌మ్యాన్ కార్మి కుల తరపున జిల్లా కార్యదర్శి మోత్కూరి కోటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం..

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ విజ్ఞాన జ్యోతి స్కూల్ 2003-2004 బ్యాచ్ విద్యార్థినివిద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం చేసుకున్నారు. 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులు కలుసుకొని వారి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. 10 తరగతి వరకు పూర్తి చేసి పై చదువులకు కొందరు జీవనోపాధి కోసం, కొందరు వ్యాపార రంగంలో కొందరు ఎవరికి తోచిన విధంగా వారు జీవిస్తూ 20 సంవత్సరాల తరువాత మళ్లీ అందరూ కలుసుకొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. గురువులతో కలిసి చిన్ననాటి తీపి జ్ఞాపకాలు, అల్లరి చేష్టలు, ఆటలు పాటలు గుర్తుచేసుకుని కష్టసుఖాల్లో పాలు పంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు లక్కం విజేందర్, నాగరాజు రాజ్‌కుమార్, ప్రసాద్, శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



చలివాగులో.. ఇద్దరి యువకులు మృత్యువాత

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండల కేంద్రంలో రాఘవరెడ్డిపేట, టేకుమట్ల మధ్య చలివాగులో సరదాగా స్నానానికి వెళ్లిన ఇద్దరు యువకులు ఆదివారం మృతి చెందారు మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన సొల్లేటి రాములు (45), గ్రామపంచాయతీ సిబ్బంది గీస హరీష్ (25) అనే ఇద్దరు యువకులు ఉదయం 10 గంటలకు చలివాగు సమీపంలో సరదాగా స్నానానికి వెళ్లిన ఇద్దరిని ప్రమాదవశాత్తు అందులో మునిగి మత్యువాత పడ్డారు. అనంతరం అక్కడే బ్రిడ్జి సమీపాన కొందరు మత్స్యకారులు వీరిద్దరిని గమనించి కాపాడడానికి దగ్గరికి వెళ్లేసరికి మునిగిపోయారు. ఎంత వెతికినా దొరకకపోగా చనిపోయి ఉంటారని అనుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న టేకుమట్ల పోలీస్ సిబ్బంది హుటాహుటిన చేరుకొని ఇరువురి సహాయంతో మృతదేహాలను వెలికి తీశారు. తదుపరి పంచనామా చేసి పోస్టుమార్టంకు పంపించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి మృతి తీరని లోటు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాముత్తారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఆదివారం బూసి దేవేందర్‌రెడ్డి ఆకస్మిక మృతి ఈ ప్రాంతానికి తీరని లోటని పలువురు నెమరు వేసుకుంటున్నారు. దేవేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడు. టిఆర్ఎస్ నాయకుడిగా నాడు పీపుల్స్ వార్ పార్టీ కార్యకర్తగా నాటి నేతలు రమేష్, శోభక్క, తతన్న, ప్లాటూన్ నాయకుడు ప్రభాకరన్నలతో మంచి సంబంధాలు ఉండి లీగల్ నాయకునిగా ఎదిగి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాడు. మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ బాంబు దాడిలో దేవేందర్ రెడ్డి పై ఫోటో కేసు నమోదైన చరిత్ర ఉంది. అలాగే రేగులగూడెం గ్రామపంచాయతీలో నాటి పీపుల్స్ వార్ పార్టీ అభివృద్ధి కమిటీ నాయకునిగా పనిచేశారు. చురుకైన నాయకునిగా ఎదిగి గ్రామపంచాయతీ పరిధిలో పేద ప్రజల కోసం పోడు భూములు దున్నుకోవాలని పిలుపునిచ్చి ఎవరైనా అభ్యంతరం తెలిపితే తన సైన్యంతో ఎదుర్కునే వాడు. అలాగే దేవేందర్ రెడ్డి అండతో గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 250 బోర్లు వేయించిన చరిత్ర ఇతనిది. గత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా పోటీచేసి ఎన్నికయ్యారు. అతను చనిపోవడం పట్ల చుట్టుపక్కల గ్రామాలతో పాటు అనేక అనేకమంది ప్రజా ప్రతినిధుల, మిత్రులు బంధువులు దేవేందర్‌రెడ్డి పట్ల ఈప్రాంతానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానంలో.. రామగుండం కమిషనర్ పూజలు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవ్‌పూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామినిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్ వారి కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు వారికి రాజగోపురం నుండి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చకులు శేష వస్త్రాలతో సన్మానించి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈకార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, కోటపల్లి ఎస్సై రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ ఆయుధపూజలో పాల్గొన్న అర్చకులు శరత్ చంద్రశర్మ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు "శరత్ చంద శర్మ శని వారం సీఎం రేవంత్ రెడ్డి ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొనడం గర్వించ దగ్గ విషయం. కాళేశ్వరం బిడ్డగా మేము మా మిత్రునిగా గౌరవంగా భావిస్తున్నాము. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
4
జనగామ
సోమవారం అక్టోబర్ 14, 2024
www.navatelangana.com



దసరా ఉత్సవాల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో దసరా ఉత్సవాల వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి మండల ప్రజలకు జమ్మిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలతో పాటు కొడకండ్ల మండల ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

నాగులమ్మ దేవాలయం గ్రామ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో నాగులమ్మ దేవాలయం నూతన గ్రామ కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మస్రం మనోహర్ ఉపాధ్యక్షులుగా మధురం వెంకటనారాయణ దూలం సతీష్ ప్రధాన కార్యదర్శిలుగా సింగారం రతన్, గోధుమల ప్రసాదరావు, సింగారం మనోజ్‌కుమార్, కోశాధికారిగా దామెర సతీష్, కార్యవర్గ సభ్యులుగా ఉపేందర్, బోయిని పరశురాం, ఎల్లంల రవి, పసునూరి ఏకాంబ్రంతో పాటు గౌరవ అధ్యక్షులుగా సుంకరనేని కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



సీఐని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి నర్మెట్ట సర్కిల్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య (అభయ్)ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పలు అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారనీ గంజాయి మత్తు పానీయలకి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారికి సరైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సరైన మార్గంలో నడిపించేలా కషి చేద్దామన్నారు. సీఐని కలిసిన వారిలో నూకల నర్సిరెడ్డి, కొల్ల శరత్ రెడ్డి,శివరాత్రి రాజనర్సయ్య ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కట్కూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సాకలి రుద్రాక్ష యాదగిరి మృతదేహానికి నివాళులు అర్పించి మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజుగౌడ్ తన వంతు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కూతురుకి సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

జర్నలిస్టు కూతురు మొన్న జరిగిన డీఎస్సీ ద్వారా టీచర్‌గా ఎన్నిక కావడంతో అలింపూర్‌లో రాక్ స్టార్ యూత్ సభ్యులు సౌజన్యను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇలానే కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు.

రవీందర్‌రావుకు ఘన సన్మానం

నవతెలంగాణ-లింగాలఘణపురం

రాష్ట్ర తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం (టీకేఎన్‌బీఎస్) ఉపాధ్యక్షులుగా మండలంలోని నెల్లుట్ల గ్రామ శివారులో శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన నెల్లుట్ల రవీందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్షేత్ర స్థాయిలో సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. రవీందర్‌రావుకు సన్మానం చేశారు.

ఘనంగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు లెంకల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రొఫెసర్ జయశంకర్ జిల్లా తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మారుమూల గ్రామాలకు సీసీరోడ్లను ఏర్పాటు చేసి, జిల్లాను అభివద్ధి పథంలో నడిపించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఈర్ల సదానందం, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపు భిక్షపతి, నాయకులు కొలుగూరి రాజేశ్వర్‌రావు, సూర నర్సింగరావు, పగడాల ఐలయ్య, కట్టంగూరి సుభాష్, మడికంటి మహేందర్, ప్రభాకర్, అన్నా రాపు రాజు, గుర్రాల సుమన్‌రెడ్డి, ఊకంటి వీరారెడ్డి రెడ్డి, బింగి భిక్షపతి, సంతోష్, ముద్దమల్ల సమ్మయ్య, కందికట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: టేకుమట్ల మండల కేంద్రంలో సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు సభ్యులు, కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులు తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, ప్రస్తుత శాసన మండలి ప్రతిపక్ష నేత భూపాలపల్లి నియోజకవర్గ సత్వర సమగ్ర అభివద్ధికి అహర్నిశలు కషి చేసిన జనహదయనేత జయశంకర్ జిల్లా సాధనకర్త సిరికొండ మధుసూదనాచారికి మండలంలోని నాయకులు, గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

గణపురం: మండలంలోని గణపురం. చెల్పూర్ గ్రామాల్లో తెలంగాణ తొలి స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోలా రవీందర్, బైరగాని కుమారస్వామి గౌడ్, సూర్యదేవర కార్తీక్, కట్ల శంకరయ్య, డాక్టర్ జన్నయ్య పాశికంటి రామకష్ణ. కె.వెంకటరమణారెడ్డి. తంగళ్ళపల్లి వెంకన్న. హరి పసాద్, అల్లూరి చిన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా శక్తి టిఫిన్ సెంటర్ నిర్వాహకులకు అభినందనలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాటారం కాంగ్రెస్ నాయకులు ఆదివారం కాళేశ్వరం దర్శనానికి వెళుతున్న సందర్భంగా మహాదేవ్‌పూర్ లో నిర్వహిస్తున్న మహిళా ఇందిర శక్తి టిఫిన్ సెంటర్ లో టిఫిన్ చేశారు. ఈసందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న మహిళలను అభినందించారు. మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మదిలో నుండి వచ్చిన మంచి ఆలోచనతో గ్రామీణ ప్రాంతం మహిళలను స్వయం ఉపాధి ద్వారా మహిళలను లక్షాధికారులను చేయాలనే సంకల్పంతో వచ్చిన పథకం ఇందిరా మహిళా శక్తి ఇందులో భాగంగా మహాదేవ్‌పూర్‌లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళ శక్తి ద్వారా ఐదుగురు మహిళలు ఈ హోటల్‌ను నిర్వహిస్తున్నారు. రుచి కరమైన టిఫన్ అందిస్తున్నందుకు వారిని అభినందించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

నవతెలంగాణ-లింగాల గణపురం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.స్థానికులు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వడిచర్ల గ్రామంలోని జనగామ సూర్యపేట జాతీయ రహదారిపై గ్రామ సమీపంలోని చిన్న మోరి వద్ద సూర్యపేట నుంచి సుల్తానాబాద్‌కు వెళుతున్న కారు అదుపుతప్పి మోరి పిల్లర్‌కు ఢీకొని కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన రవీందర్‌రెడ్డి (32) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మండలంలోని కళ్లెం గ్రామ సమీపంలో జనగామ మోత్కురు ప్రధాన రహదారిపై జనగామ నుంచి గుండాలకు వెళ్తున్న ద్విచక్ర వాహనం అతివేగంగా అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న కందకంలో పడి గుండాల చెందిన ఊర దవీన్ (28) వయసు కలిగిన



వాడు దుర్మరణం చెందారు. మృతుడికి భార్యతో పాటు రెండు నెలల పాప ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ

విజయదశమి సందర్భంగా శనివారం దసరా ఉత్సవాలను జనగామలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. శనివారం జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటలో జనగామ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన నిర్వహించిన ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వేలాది మంది పట్టణ ప్రజలు బతుకమ్మ కుంట గ్రౌండ్లో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. పది తలలు గల రావణుని విగ్రహాన్ని బాంబులతో పేల్చి ఉత్సవాలు నిర్వహించారు. బాణాసంచా పేలులతో ప్రజల కేరింతలతో బతుకమ్మ కుంట సందడి సందడిగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి విజయమన్నారు. ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో విరజిల్లాలని కోరుకున్నారు. పార్టీలకతీతంగా జనగామ పట్టణాన్ని మరింత అభివద్ధి చేసుకునేందుకు తమ వంతు కషి చేస్తానన్నారు. ప్రజల సహకారంతో ప్రభుత్వం నుండి నిధులు తీసుకోవచ్చేలా చేసి అభివద్ధి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తాళ్ల సురేష్ రెడ్డి, బొట్ల శ్రీనివాస్, బండ పద్మ యాదగిరి రెడ్డి, హరిచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల గణపురం : విజయదశమి దసరా ఉత్సవాలు శనివారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఉత్సవ కమిటీ చైర్మన్ చెట్ల ఉపేందర్‌రెడ్డి జండా ఎగరవేశారు. మరికొన్ని గ్రామాలలో సొరకాయలను మేకపోతులను బలి ఇచ్చి దసరా ఉత్సవాలు జరుపుకున్నారు. కొన్ని గ్రామాలలో రావణాసురుని విగ్రహాన్ని ధ్వంసం



చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ప్రజలు ఉత్సవాలు అధిక సంఖ్యలో పాల్గొని జమ్మి పూజ నిర్వహించారు. జమ్మి ఆకును ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగనం చేసుకుని దసరా సంబరాలు చేసుకున్నారు. ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ భారీ బందోబస్తు నిర్వహించారు.మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి వారి దేవస్థానం జీడికల్‌లో శనివారం విజయ దశమి (దసర) సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామి వారి సేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వంశీ, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంతో పాటు గ్రామాలలో విజయదశమి సంబరాలను ప్రశాంతంగా జరుపుకున్నారు. శనివారం కావడంతో కొందరు శనివారం మరికొందరు ఆదివారం కూడా దసరా వేడుకలను నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అలింపూర్‌లో పాలపిట్ట దర్శనం వెళ్లి వస్తున్న మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ మాసూద్ తో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



సిద్దేశ్వర ఆలయాన్ని దర్శించిన 'బండి'

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ప్రసిద్ధి చెందిన కొడవటూర్ సిద్దేశ్వర ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కమాన్ వద్ద మంత్రికి స్థానిక బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించడానికి తనవంతు కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, చిమ్ముల నరేందర్‌రెడ్డి, బేజాడి సిద్ధులు, దొంతుల చంద్రమౌళి, పెండ్యం నాగేష్, సుందర రాములు, తదితర నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా దసరా వేడుకలు..

శ్రీసీతారామస్వామి వార్ల ఊరేగింపు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో విజయదశమి సందర్భంగా శ్రీ రామాలయం నుండి శ్రీ సీతా రామచంద్ర స్వామి వార్లను ఊరేగింపు సేవలో గోదావరి నది వద్దకు తీసుకువెళ్లి శమీ పూజ, అపరాజిత పూజ నిర్వహించి తిరిగి స్వామి వార్లను ఆలయ ప్రవేశం చేసి దర్శనం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చక స్వాములు, సిబ్బంది, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, పోలీస్ సిబ్బంది, కాళేశ్వరం గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మహాదేవ్‌పూర్, అన్నారం, సూరారం, అంబటిపల్లి, ఇతర గ్రామాలలో శమీ పూజ నిర్వహించి జమ్మి ఆకు తీసుకొచ్చి అలాయ్‌బలాయ్ తీసుకున్నారు.

ఘనంగా దసరా వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలవ్యాప్తంగా దసరా పండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలోనూ సాంప్రదాయబద్ధంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో, పసర గ్రామంలో రావణాసుర వధ కార్యక్రమాన్ని అశేష జనవహిని వీక్షిస్తున్న సమయంలో టపాసులతో పేల్చి వేడుక చేసుకున్నారు. అనంతరం భారీ స్థాయిలో బాన సంచాను కాల్చారు. పండగ సందర్భంగా ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా సీఐ రవీందర్, ఎస్సై కమలాకర్, పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

మంగపేట : దసరా వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాలకు వెళ్లిన ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో శమీ వక్షానికి శమీ పూజలు చేసి జమ్మి ఆకును తమ



బంధు మిత్రులకు పంచి ఆప్యాయతను చాటుకున్నారు. బతుకు బతుకుతెరువుకు పట్టణాలకు వలస వెళ్లిన వారు పండగ సందర్భంగా ఇండ్లకు చేరుకోవడంతో గ్రామాలు జన సందోహంతో కళకళలాడాయి.

అంగరంగా వైభంగా దసరా వేడుకలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

దసరా పండుగ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 30గ్రామాలలో ఆదివారం దసరా పండుగను పురస్కరించుకొని ప్రజలు నూతన వస్త్రాలను ధరించి సాయంత్రం వేళల్లో గ్రామ బొడ్రాయిల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు సోరకాయలను కోసి, జంతు బలులను నిర్వహించి షమీ పూజ చేపట్టారు. షమీ పూజ అనంతరం జమ్మి ఆకు కోసం గ్రామాలలోని ప్రజలు ఎగబడ్డారు. పోలీస్ స్టేషన్‌లో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి ఆయుధ పూజలు నిర్వహించారు. గ్రామాలలో దసరా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రాజేష్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువతి, యువకులు పాల్గొన్నారు.

నర్సంపేట : ఊరూరా దసరా పండుగ ఉత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆదివారం దసరా పండుగ రోజున గ్రామ బొడ్రాయి వద్ద ఆనకాయ కొట్టగా పలు చోట్ల గొర్రె పిల్లను వధ చేశారు.రక్త తిలకం కోసం. జమ్మి చెట్టు వద్ద శమి పూజ చేశాక ఆకు కోసం జనం పోటీ పడ్డారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వంశపారంపర్యంగా సాగుతున్న జమ్మి పూజలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్, చింతల నరేందర్, మేరుగు సత్యనారాయణ, జీజుల సాగర్, మెదరబోయిన శ్రీనివాస్, అంకాల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో బొడ్రాయి, సర్వాపురం, ద్వారకపేట, వల్లబ్ నగర్‌లో దసరా పండుగ పూజలు చేశారు. సాయంత్రం అంగడీ మైదానంలో పలు సాంస్కృతిక ఆటా పాట నిర్వహించారు. రావణాసూరిడి కట్‌పుట్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ నిప్పటింటించగా టపాసులు పేలి ప్రూరు మోగాయి. ఉత్తమ బతుకమ్మలకు ఎంపికైన మహిళలకు బహుమతులు అందజేశారు.

కాశిబుగ్గ : ఖిలా వరంగల్ తూర్పుకోటలో రావణాసుర వధ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వచారు. ఈసందర్భంగా దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు, 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా తూర్పుకోటలో అఖిలపక్ష ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతకమ్మ దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు ఆర్థికంగా సహకరించిన దాతలు, ఆర్మీ నేవీలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు నాయకులు సిద్ధం నరేష్, అచ్చ లక్ష్మి, ఉత్సవ కమిటీ సభ్యులు కందిమల్ల మహేష్, బోయిని దూడయ్య,, బెడిదే వీరన్న, ధర్మరాజు, గన్నారపు రమేష్,, జగదీష్, చందర్, రాంబాబు, శ్రీనివాస్ కిషోర్ అమర్ ఎల్లయ్య వీరస్వామి సతీష్ శ్రీనివాస్, ఉమేష్, కుమార్, రఘు, నవీన్, రంజిత్, వేణు, ప్రభాకర్, సారంగపాణి, అరుణ్,, అమర్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండ మండలంలోని విజయదశమి (దసరా) వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో బొడ్రాయి గ్రామ దేవత వద్ద దసరా వేడుకల్లో పూజ కార్యక్రమాలు చేపట్టి వేడుకలను నిర్వహించుకున్నారు. గ్రామాల్లో దసరా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నెక్కొండలో నక్షత్ర యూత్ ఆధ్వర్యంలో అంగడీ మైదానంలో ఏర్పాటు చేసిన రావణ వద కార్యక్రమాన్ని పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి, సిఐ, ఎస్ఐ తో కలిసి ప్రారంభించారు.

ప్రొఫెసర్ సాయిబాబా మృతి

భారత విప్లవోద్యమాలకు తీరని లోటు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు, ముఖ్యంగా అణగారిన ప్రజానీకానికి తీరని లోటు అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తాలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయిబాబా జీవిత కాలం అణగారిన ప్రజల హక్కుల గొంతుకగా పౌర హక్కుల నాయకుడిగా ప్రజా సమస్యలను తన కలం ద్వారా నవతరం విద్యార్థి లోకానికి ఎన్నో జీవిత పాఠాలు నేర్పిన గొప్ప మహోన్నత మానవత్వం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లపల్లి మల్లయ్య , జీడి సోమయ్య కొనకటి కళింగరాజు ,మోత్కుపల్లి విజయ్, తూర్పాటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



కొమ్మూరిని కలిసిన బాలకిషన్ గౌడ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగాం ఇన్చార్జి డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తన నివాసంలోని దసరా శుభాకాంక్షలు తెలిపి జమ్మి పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని బచ్చన్నపేట సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్ బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు మహాత్మ చారి చెరుకూరి శ్రీనివాస్ పెద్ద చిట్టి మోహన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు కరుణాకర్ పాల్గొన్నారు.

నైట్ వాచ్‌మెన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-లింగాల గణపురం

మండలంలోని బండ్లగూడ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి మహిళా నైట్ వాచ్మెన్ కోసము దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాలయంలో ఒక నైట్ వాచ్మెన్ పోస్టు ఖాళీగా ఉందని కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్నారు. మండలానికి సంబంధించిన మహిళలు కనీసం విద్యార్హత పదో తరగతి ఉండాలని, వేతనం రూ.9750 ఉంటుందని తెలిపారు. అర్హత గల మహిళలు ఈనెల 16 తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 81799 85 886 నెంబర్ను సంప్రదించగలరని సూచించారు.

ఆకాశంలో వింత

నవతెలంగాణ-బచ్చన్నపేట

విజయ దశమి సందర్భంగా మండల కేంద్రంలో మండల ప్రజలకు ఆకాశంలో ఇంద్రధనస్సు కనబడడంతో ప్రజలు ఆసక్తిగా అదష్టంగా భావిస్తూ తిలకించ సాగారు. ఒక్కసారిగా ఆకాశం సిద్దిపేట మార్గంలోని రాజన్న బాయ్ వద్ద ఇలా మారడంతో వాహనదారులు, మండల ప్రజలు ఆసక్తిగా తిలకించసాగారు.

మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం అందజేత..

నవతెలంగాణ చిట్యాల

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మృతుడు మహేష్ గౌడ్ కుటుంబానికి ఆదివారం తోటి మిత్రులు రూ.32 వేల ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోని బుర్ర మహేష్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మండల కేంద్ర యువకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.32 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో గంగాధర రాజుగంగాధర రాజు నేపాలి రాకేష్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, కట్కూరి నరేందర్ శ్రీనివాస్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ బండి రాజు శ్రీధర్, శ్రీనివాస్ లవన్, బాబు, శ్రీనివాస్, వంశీ, అఖిల్, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి పుట్ట పరామర్శ..



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్‌లో మాజీ ఎంపీటీసీ అంగజాల రమేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు నియోజకవర్గ బీసీ మహిళా అధ్యక్షురాలు గీతా భాయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ రమేష్ కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మాజీ ఎంపీటీసీ అంగజాల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మహాదేవ్‌పూర్ మాజీ జడ్పీటీసీ, ప్రస్తుత పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆదివారం దుబ్బగూడెంలో వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు కుటుంబ సభ్యులు ఉన్నారు.



నవతెలంగాణ
మహబూబాబాద్
సోమవారం అక్టోబర్ 14, 2024 www.navatelangana.com



ఉదయ్ చందర్ మృతి తీరని లోటు

ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

అనునిత్యం ప్రజలతోనే జీవనం,, కార్యకర్తలకు తోడు నీడ కాంగ్రెస్ పార్టీకి అండాదండ అలుపెరగని సైనికుడు కార్యకర్తల గుండెల్లో ఉదయించిన చంద్రుడు చుక్కల ఉదయ్ చందర్ మృతి పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబాబాద్ లో కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది చుక్కల ఉదయ్‌చందర్ దశదినకర్మ కార్యక్రమాల్లో వేం నరేందర్ రెడ్డి మంత్రి ధనసిరి సీతక్క,ఎంపీ బలరాంనాయక్ ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భుక్యా మురళీనాయక్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ కోసం తీవ్రంగా కృషి చేసినటువంటి చుక్కల ఉదయ్ చందర్ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. తమ గెలుపులో ఉదయ్ చందర్ అనునిత్యం కృషి చేశారన్నారు. అనంతరం వారి కుటుంబనికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే అన్ని విధాలుగా అండదండగా నిలుస్తామని అధైర్య పడవద్దని, వారి యొక్క కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ టీపీసీసీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, నియోజకవర్గ మండలాల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, పలు వార్డుల కౌన్సిలర్లు, మాజీ వైస్ చైర్మన్లు, చైర్మన్లు మార్కెట్ చైర్మన్‌లు, రాష్ట్ర నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గార్లలో రెపరెపలాడిన మువ్వ వన్నెల జెండా..!

1952 నుండి కొనసాగుతున్న అనవాయితీ కొనసాగింపు

నవతెలంగాణ-గార్ల:



విజయదశమి పండుగ ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మసీదు సెంటర్‌లో ఉన్న గద్దెపై మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మంగమ్మ శనివారం జాతీయ జెండాను ఎగురవేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా దసరా పండుగ రోజున నైజాం నవాబు పాలన లో స్థానిక మసీదు సెంటర్‌లో ఉన్న గద్దెపై నైజాం నవాబు నెలవంకతో ఉన్న జెండాను ఎగురవేసిన నాటి నుండి దశాబ్దాల కాలంగా అనవాయితీగా వస్తుందని చెప్పారు.1952లో మున్సిపాలిటీగా ఉన్న గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాటేటి కిషన్‌రావు చైర్మన్‌గా ఎన్నికై దసరా పండుగ సందర్భంగా కాంగ్రెస్ జెండాను ఎగురవేయగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయవద్దని, కాంగ్రెస్-కమ్యూనిస్టుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఈవిషయమై ఉభయులూ కోర్టుకు వెళ్లగా కోర్టు దేశభక్తికి చిహ్నంగా, మతసామరస్యానికి ప్రతీకగా జాతీయ జెండాను ఎగురవేయాలని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. నాటి నుండి మున్సిపాలిటీ గ్రామ పంచాయతీగా మారినప్పటికీ సర్పంచ్‌గా గెలిచిన వ్యక్తి జాతీయ జెండాను ఎగురవేయడం అనవాయితీగా వస్తుందని చెప్పారు. ప్రస్తుతం సర్పంచ్‌ల కాలం ముగియడంతో ప్రత్యేక అధికారి జెండాను ఎగురవేశారు. అనంతరం జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి, పాలపిట్టను దర్శించుకున్నారు. ముందుగా స్థానిక గ్రామ పంచాయతీ నుండి పట్టణ పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగింపుగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గార్ల-బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై జీనత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర కిషన్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు అజ్మీర బాన్సిలాల్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, కందునూరి ఈశ్వర్ లింగం, బానోతు హటీరాం, జి.మురళీ తారక్, శ్రీను, పురప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా దసరా పండుగ వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

విజయదశమి పండుగ ఉత్సవాలను శనివారం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని పట్టణాలలో ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటూ బిజీగా జీవితం గడుపుతున్న కుటుంబాలు, ఆడపడుచులు పల్లెలకు రావడంతో పలు గ్రామాలలో పండుగ సందడి నెలకొంది. ఈసందర్భంగా ఆలయాలలో పూజలు నిర్వహించడం, వివిధ రకాలైన పిండి వంటలు చేస్తూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. నిత్యం సెల్ ఫోన్లు, కంప్యూటర్‌లు, వివిధ పనులతో బిజీగా గడిపే కుటుంబాలు దసరా పండుగ వారసత్వాన్ని సాగిస్తూ పండుగ సంస్కృతిని చాటుకున్నారు.

ఘనంగా పూర్వం విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో లాల్ బహదూర్ పాఠశాలలో ఏడవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1998-2004 7వ బ్యాచ్ ఉప్పరపల్లి లాల్ బహదూర్ స్కూల్‌లో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జోగు డాంగయ్య, భాస్కర్, వెంకటేశ్వర్లు, సోమయ్య, సురేందర్, శారద, సఫియా అలాగే విద్యార్థులు ఏర్పుల కుమార్‌యాదవ్, మహేందర్‌నాయక్, మురళీ, సుమన్, వెంకన్న, సందీప్, సుజాత, రఫ్య శోభారాణి, కల్యాణి, స్వప్న, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుల చేయూత

రూ.40 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



:కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన గొట్టే శ్రీనివాస్ దంపతులు గత కొద్దీ రోజుల క్రితం మృతి చెందగా చిన్న నాటి మిత్ర బంధం(2000-2001) శ్రీనివాస్ పిల్లల చదువులు, ఖర్చులకి ప్రతి సంవత్సరం భరించేందుకు ముందు కువచ్చారు. ఈ సంవత్సరానికి రూ.40వేలు పిల్లలకు అందించారు. ఈకార్యక్రమంలో బుర్ర సురేష్ గౌడ్ (సీఐ రైల్వే), వోలం సందీప్, బండారు నరేష్ గౌడ్, మమత, సుజాత, రజియా, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బిస్కెట్లు జ్యూస్ పంపిణీ..

నవతెలంగాణ - కురవి



స్వచ్ఛంధ సంస్థ వారి సహకారంతో వికాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆది వారం మహ బూబాబాద్ జిల్లా కురవి మండలంలోని లింగ్యా తండా(కె) గ్రామంలో పేద గిరిజనులకు బిస్కెట్ జ్యూస్ పంపిణి కార్యక్రమం నిర్వహి ంచారు. ఈకార్యక్రమానికి కురవి ఎస్సై సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని నిరుపేద కుటుంబాలకు బిస్కెట్ ప్యాకెట్లు, జ్యూస్ పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు బాధావత్ రఘునాయక్, యుగంధర్, వెంకన్న, బాలాజీ. జై.రాములు. బి.విఠల్, చందు, మదన్, సునీల్, వినోద్, అఖిల్, మాజీ అధ్యక్షులు బానోతు రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-తొర్రూరు

ప్రొఫెసర్ సాయిబాబా శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం దేశానికి, పౌరులకు, ఆదివాసులకు, దళితులకు, మైనారిటీలకు, పేద వర్గాలకు, కార్మిక వర్గానికి తీరని నష్టమని, ఆయన మృతికి తీవ్ర ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ తొర్రూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, తొర్రూరు మండల కార్యదర్శి చింత మోహన్‌లు ఆదివారం తెలిపారు.

చికిత్స పొందుతున్న యువకుడికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రంలోని సినిమాహాల్ బజార్‌కు చెందిన మహమ్మద్ ఫరీద్ ఇటీవల గుండెకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాదు లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన రూ.70,600ను ఫరీద్ కుటుంబానికి అందించారు. పేద కుటుంబానికి చెందిన ఫరీద్ అనారోగ్య సమస్యను అర్థం చేసుకోని ఆర్థిక సహాయం అందించిన దాతలకు, సహకరించిన ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులకు ఫరీద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో కందునూరి శ్రీనివాస్, రహీంఖాన్, షబీర్ ఖాన్, ఎస్‌కే.యాకూబ్ పాషా, బాబూలాల్,శ్రీకాంత్, అఫ్జల్ బేగ్, నరేష్, విజయ్, యాకూబ్ పాషా, సత్తి మేస్త్రి, జాన్‌ఖాన్, అక్బర్‌పాషా, మెహరాజ్, సలీం, అఖిల్, దుర్గాప్రసాద్, కిషోర్, రాజేందర్, సద్దాం, నాని, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి..



దసరా సంబరాల్లో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు సిరి సంపదలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం దసరా ఉత్సవాల సందర్భంగా దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకుని ఆయన వేడుకున్నారు. సాయంత్రం రెండు ప్రదేశాలలో జరిగిన రావణాసురుడు వధ దహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామచంద్రనాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ ప్రజల దీవెనలు ఆశీస్సులతో ప్రజా ప్రతినిధిగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఎన్ని కష్టాలు వచ్చినా ఆదుకుంటామని ప్రభుత్వం చేయూతనిస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో అకాలంగా వచ్చిన వరదల బీభత్సానికి రైతులకు బాధితులకు ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం చేసి ఉపశమనంగా అందించామని వివరించారు. రైతులకు ఇంకా రావాల్సిన నష్టపరిహారం త్వరలో వస్తుందని రైతులు ఓపికతో ఉండాలన్నారు. అంతేగాక దసరా రోజు ప్రజలు పాలపిట్టను, జమ్మి చెట్టును ఆనవాయితీగా చూడటం జరుగుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 40 గంటల్లోనే ప్రజా పాలనకు సంబంధించిన ప్రణాళికను అమలు చేశామన్నారు. అందులో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీకి మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. మరికొన్ని సంక్షేమ పథకాలు త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన అయిలమల్లు, కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, గుండగాని వెంకన్న, ఉత్సవ కమిటీ నాయకులు గుండగాని వేణు, అలువాల ఉపేందర్, ప్రముఖ వ్యాపారస్తులు మధు, సురేష్, నవీన్, తదితరులు ఉన్నారు.

ఘనంగా రావణాసుర వధ కార్యక్రమం..

వేల సంఖ్యలో రంగలీల మైదానం కిటకిట..

ముఖ్యఅతిథులుగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో విజయదశమి పురస్కరించుకొని ప్రతి ఏడాది హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రావణాసుర వధ కార్యక్రమం అంగరంగ వైభవంగా శనివారం సాయంకాలం రంగలీల మైదానం (అంగడి ప్రాంగణం)లో నిర్వహించారు ఈకార్యక్రమాన్ని తిలకించేందుకు గూడూరు మండలంలోని వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు రావణాసుర వధ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రతి ఏడాది దసరా పురస్కరించుకొని గ్రామ పెద్దలు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుండి దేవుడిని ఊరేగింపుగా తీసుకొని వచ్చి జమ్మి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. తదుపరి హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల మధ్య రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణసంచా, లైటింగ్ ప్రజలను ఆకట్టుకుంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌లు పాల్గొన్నారు. వారి సందేశాన్ని ప్రజలకు అందజేశారు. చెడుపై విజయం సాధించడమే విజయదశమి అని శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్, కమిటీ నిర్వాహకులను అభినందించారు తదుపరి రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సహకరించిన పలు పార్టీల నాయకులు, వ్యాపారస్తులను సన్మానించి భగవద్గీతను బహుకరించారు ఈకార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, వివిధ పార్టీల నాయకులు సునావత్ రమేష్, కత్తి స్వామి, వాంకుడోత్ కొమ్మాలు, చిట్టే వెంకన్న, బుడిగ సతీష్‌గౌడ్, బీరం శ్రీపాల్ రెడ్డి, చంటి స్వామి, మేరెడ్డి సురేందర్, చెల్పూరు వెంకన్న, చిల్పూరి శ్రీశైలం, వల్లపు శ్రీనివాస్, చ ప్రముఖులు పాల్గొన్నారు



సీఐ బాబురావు ఆధ్వర్యంలో బందోబస్తు..

మండల కేంద్రంలో నిర్వహించిన రావణాసుర వధ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గూడూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బాబురావు ఆధ్వర్యంలో భారీ భద్రత చేపట్టారు. సర్కిల్ పరిధిలోని పోలీసు బలగాలు గూడూరులో భద్రత చేపట్టాయి. సీఐ బాబురావు ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. ఈకార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి. గంగారం ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

అధర్మం పట్ల ఎవరు నిలబడ్డా అంతం తప్పదు..



అందరూ విలువలతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలి
దసరా ఉత్సవాల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

సమాజంలో ప్రతి ఒక్కరూ ధర్మం కోసం పాటుపడాలని అధర్మం పక్షాన నిలబడ్డ ఎంతటి వారికైనా అంతం తప్పదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని ఎత్తిరాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్క్ ప్రాంగణంలో ఓట్స్ వాలంటరీ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన రావణవధ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ-రాజారామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ఈవిజయదశమి ప్రతి ఒక్కరికి సకల విజయాలను సిద్ధింప చేయాలని, ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లి విరయాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో అధర్మం పట్ల ఎవరు నిలబడ్డా చివరికి అంతం తప్పదన్నారు. ప్రతి ఒక్కరూ విలువలతో కూడిన జీవితాన్నీ గడపాలన్నారు. సమాజంలో మహిళలు అసమానతలు లేని జీవితాన్ని గడపాలని, హక్కులలో పురుషులతో పాటు సమానంగా ఉండాలని సూచించారు. శక్తివంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని సూచించారు. ధర్మస్థాపనకు నిదర్శనంగా విజయాలను అందించే విజయదశమిగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజు శుభ సూచికగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు. అనతికాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రం ముందంజలో నిలిచిందని, ప్రజా ప్రభుత్వ పాలన దేశానికి ఆదర్శమన్నారు. విజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్ని ఫలించాలని ఆకాంక్షించారు. స్త్రీశక్తిని పూజించే ప్రజలందరూ సమాజంలో స్త్రీలందరిని గౌరవించాలని సూచించారు. విజయదశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

నరేష్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి, విప్ రామచంద్రనాయక్

నవతెలంగాణ- మరిపెడ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రాజకీయ నేత నూకల నరేష్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్‌లు అన్నారు. ఆదివారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, కాంగ్రెస్ నేత నూకల నరేష్‌రెడ్డి కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ లు పరామర్శించారు. ఈసందర్భంగా నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. వారితోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలు మల్లు, మాజీ సర్పంచ్ పానుగోతు రామ్‌లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మూడు మండలాల ఇన్‌ఛార్జ్ కాలం రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దస్రు నాయక్ తదితరులు ఉన్నారు.



ఈనెల 18న జరిగే సీపీఐ(ఎం) పార్టీ మండల మహాసభను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో చాగంటి కిషన్ అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసరల ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రైవేటీకరణను ఆపాలని దేశంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని, అట్టి బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, హైడ్రా పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈనెల 18న కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో జరిగే సీపీఐ(ఎం) పార్టీ మండల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు తాడబోయిన శ్రీశైలం అల్లుగొండ సావిత్ర, గొడిషాల వెంకన్న సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి హల్చల్..!

స్టేజి పైకి దూసుకెళ్లిన నాయకుడు.. అడ్డుకున్న పోలీసులు..

నవతెలంగాణ-తొర్రూరు



తనను స్టేజి పైకి పిలవలేదని అసహనానికి లోనైన ఒక కాంగ్రెస్ నాయకుడు స్టేజి పైకి దూసుకెళ్లిన ఘటన శనివారం రాత్రి తొర్రూరులో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, పార్టీ వర్గాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తొర్రూరు పట్టణ కేంద్రంలోని యతి రాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్క్‌లో శనివారం రాత్రి ఓట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు, రావణ వధకార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిర్వాహకులు అతిథులను, పార్టీ నాయకులను స్టేజి మీదికి ఆహ్వానించారు. ఈక్రమంలో స్టేజి కింద ఉన్న మున్సిపల్ మూడవ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు రాంబాబు తనను స్టేజి పైకి పిలవలేదని అసహనానికి గురయ్యాడు. ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపుకు ఎంతో కృషి చేశామని, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని, అధికారంలోకి వచ్చినా 10 నెలలుగా పార్టీ కోసం కృషి చేసిన నాయకులను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కార్యకర్తలే పార్టీకి ముఖ్యమని, వారి సంక్షేమం కోసం పనిచేస్తామని చెబుతున్న నాయకులు తమను విస్మరిస్తున్నారన్నారు. తనను పైకి పిలవలేదని స్టేజి పైకి దూసుకువెళ్ళాడు. పక్కనే ఉన్న పోలీసులు సదరు నాయకున్ని అడ్డుకున్నారు. ఆహ్వానం లేకుండా స్టేజిపైకి తీసుకువెళ్లడం సరైన పద్ధతి కాదని పోలీసులు వారించారు. అయినా వినకుండా దూసుకెళ్లడంతో స్టేజీపై నుండి నాయకుడిని కిందికి లాగారు. ఊహించని ఈసంఘటనతో సభికులు, ప్రేక్షకులు ఒక్కసారిగా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నారు. చివరకు పార్టీ నాయకులు అతనికి నచ్చ చెప్పినట్లు తెలిసింది.

శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపాలిటీ పరిధి 5వ వార్డు దుబ్బతండా లోని శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. కమిటీని మాజీ గౌరవ అధ్యక్షుడు వాగ్య నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా డాక్టర్ తేజావత్ బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ జైసింగ్ నాయక్, కోశాధికారిగా భూక్య తారాసింగ్ నాయక్, వైస్ చైర్మన్‌గా శంకర్‌నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. నూతన కమిటీని ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ చైర్మన్‌లు భుక్య విద్యాసాగర్, డాక్టర్ శ్రీనాథ్, టీచర్ ధరావత్ శంకర్‌నాయక్, ధరావత్ బాలాజీ, బి.బాలకుమార్, బి.హేమంత్, ధరావత్ రవీందర్, నెహ్రూ, ఠాకూర్‌నాయక్, కిషన్‌నాయక్, డాక్టర్ కిరణ్, బి.రవి, దీపక్, ధరావత్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత నిమజ్జనం..



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎస్ఎం హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఎస్ఎం హుస్సేన్ ఆబిద్ ఆలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం దేవి నిమజ్జనం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా మహారాష్ట్ర డప్పు వాయిద్యాలతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇనుగుర్తి మండల కేంద్ర వాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

వాలీబాల్ కోచ్ భిక్షపతికి ఆర్థికసాయం

నవతెలంగాణ -ఇనుగుర్తి



ఇనుగుర్తి మండలం కేంద్రంలో వాలీబాల్ క్రీడతో ఎంతో మందికి ఉపాధి కల్పించి అంతర్జాతీయ స్థాయికి ఎదిగేట్లు చేయడమంటే గుర్తొచ్చేది కందునూరి కొమురయ్య అని, అతనికి కుడి భుజంగా ఉండి ఎంతోమంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో విజేతలుగా నిలిచేటట్టు చేసిన సట్ల భిక్షపతి తన జీవితమంతా ఆటకే అంకితం,. అలాంటి భిక్షపతి నేడు అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి. నిజ జీవితంలో భార్య పిల్లలు లేక ఒంటరి జీవితం, ఆరోగ్యం పరిస్థితి విషమించిన విషయం తెలుసుకున్న అయ్యగారిపల్లికి చెందిన లయన్స్ క్లబ్ కేసముద్రం మండల అధ్యక్షులు మామిడి అశోక్ స్వతహాగా రూ.5000 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలు నేర్పి జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదిగేలా కృషి చేశారని, భవిష్యత్తు లో కూడా లయన్స్ క్లబ్ తరుపున గాని, నా వ్యక్తిగతంగా గాని సాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ కేసముద్రం మండల అధ్యక్షులు లయన్ మామిడి అశోక్, కోశాధికారి లయన్ లక్కాకుల సత్యనారాయణ, లయన్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, మాలోతు చిన్న మంగ్యానాయక్, నవనందుల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, పూజారి వెంకటేశ్వర్లు, బొర్ర శ్రీనివాస్, కూటికంటి మధులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా మరణం విప్లవోద్యమానికి తీరనిలోటు.

నవతెలంగాణ-మహబూబాబాద్

పౌరహక్కుల నేత, విప్లవ మేధావి ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమానికి తీరని లోటని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్నలు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనం న్యూడెమోక్రసీ కార్యాలయంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. . దోపిడి వ్యవస్థ నిర్మూలనకై నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కొరకు, మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడటమే సాయిబాబాకి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ నాయకులు సామ పాపయ్య, తెలబోయిన లక్ష్మయ్య ఎండి జబ్బార్, యాకయ్య గుండెల కృష్ణ పాల్గొన్నారు.



తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ సంఘం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనికి వినతి

- కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ, ఉద్యోగులు, విద్యారంగం వంటి పలు సమస్యలపై విన్నపం

నవతెలంగాణ-ఖమ్మం

ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ, ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలు, ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగస్తుల బకాయిలు, ఉద్యోగుల ఓల్డ్ పెన్షన్ విధానం, విద్యా రంగంలో ఉన్న సమస్యల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ ఆదివారం ఖమ్మంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. తమ్మినేని వీరభద్రం సానుకూలంగా స్పందించి తమ పార్టీ ఆధ్వర్యంలో సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అయన్ను కలిసిన వారిలో.. సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కుప్పిశెట్టి సురేష్, మానుకోట జిల్లా రాష్ట్ర కౌన్సిలర్ సత్యనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుమ్మడి మల్లయ్య తదితరులు ఉన్నారు.

మెడికల్ సీట్లు సాధించిన గిరిపుత్రులకు.. మంత్రి సీతక్క సన్మానం

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లాలోని అన్నంపెల్లి గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్లు సాధించగా ఆదివారం మంత్రి సీతక్క వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తన సొంత గ్రామం జగ్గన్నపేట శివారు గ్రామం అన్నంపెల్లికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించడం సంతోషంగా ఉందన్నారు. మెడికల్ సీట్లు సాధించిన పోరిక సూరజ్, పోరిక సభపతి సౌరబ్ అభయానంద్, పోరిక సాయిరాం, పోరిక కళ్యాణిలను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కుల సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఐపిఓలో 570 కోట్లను సేకరించనున్న జారో ఎడ్యుకేషన్

నవతెలంగాణ : జారో ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ అండ్ రీసెర్చ్ (జారో ఎడ్యుకేషన్) రూ 570 కోట్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) కోసం మార్కెట్ రెగ్యులేటర్ సెబికి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్హెచ్‌పి)ని దాఖలు చేసింది. ఐపిఓ ను నిర్వహించడానికి నియమించబడిన మర్చంట్ బ్యాంకర్లు నువామా వెల్త్ మేనేజ్మెంట్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్స్ మరియు సిస్టమాటిక్స్ కార్పొరేట్ సర్వీసెస్, ఆన్లైన్ ఉన్నత విద్య మరియు నైపుణ్యం పెంచే ప్రదేశంలో ఒక ప్రారంభ కదలిక, జరో ఎడ్యుకేషన్ను 2009లో సిఎండి మరియు విద్యా రంగంలో 17 సంవత్సరాల అనుభవం ఉన్న మొదటి తరం వ్యవస్థాపకుడు సంజయ్ నలుంఖే స్థాపించారు. విద్యా రంగంలో 150 సంవత్సరాల అనుభవం ఉన్న సిఈఓ డైరెక్టర్ jaro education రంజితా రామన్ అతనికి మద్దతు ఇస్తున్నారు. ఈ సంస్థ విద్యార్థులకు మరియు సి-సూట్ సిబ్బందికి దాని భాగస్వామి సంస్థల సహకారంతో వ్యక్తిగతీకరించిన, సాంకేతికతతో నడిచే డిగ్రీ ప్రోగ్రామ్లు మరియు ధృవీకరణ కార్యక్రమాలను అందిస్తుంది.

ఎంఎస్ఎన్ ఆర్గానిక్స్ పరిశ్రమను తరలించాలి

అఖిలపక్ష నాయకులతో కలిసి బీబీనగర్ వాసుల ధర్నా

నవతెలంగాణ-బీబీనగర్

యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలకేంద్రంలోని ఎంఎస్ఎన్ ఆర్గానిక్స్ పరిశ్రమను వెంటనే అక్కడ నుంచి తరలించాలని స్థానిక ప్రజలు అఖిలపక్ష నాయకులతో కలిసి పరిశ్రమ గేటు ఎదుట ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు మాట్లాడుతూ.. కాలుష్య కారకమైన ఈ పరిశ్రమ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అంతేకాకుండా దీర్ఘకాల వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, వృద్ధులు.. శ్వాసకోస వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. పరిశ్రమను మూసివేసి ఇక్కడి నుంచి వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పరిశ్రమ మూసివేసేంత వరకు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. గ్రామస్తులు ధర్నా నిర్వహిస్తున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక పోలీసులు ధర్నా స్థలికి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు నిర్వహించకుండా శాంతియుతంగా ధర్నా నిర్వహించాలని గ్రామస్తులు, నాయకులను కోరారు. ధర్నా అనంతరం పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులతో నాయకులు, పోలీసులు చర్చలు జరపగా.. ఒక్కరోజు గడువు ఇవ్వాల్సిందిగా యాజమాన్యం కోరడంతో గ్రామస్తులు ధర్నా విరమించారు. సమస్యను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని పరిశ్రమ ప్రతినిధులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పొట్టోల్ల శ్యామ్‌గౌడ్, గోళి పింగళరెడ్డి, మల్లగారి శ్రీనివాస్, గోలి నరేందర్‌రెడ్డి, పొట్ట నవీన్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురకంటిసత్తిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

15న ప్రారంభం కానున్న Hyundai మోటర్ ఇండియా లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్

నవతెలంగాణ-హైదరాబాద్ :మోటర్ ఇండియా (కంపెనీ) తమ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను 2024 అక్టోబర్ 15, మంగళవారం నాడు ప్రారంభించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ దానికి ఒక పని రోజు ముందున, 2024 అక్టోబర్ 14 సోమవారం నాడు ఉంటుంది. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ 2024 అక్టోబర్ 17, గురువారంగా ఉంటుంది. క్రిసిల్ నివేదిక ప్రకారం CY2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఓఈఎంగా ఉన్న Hyundai మోటర్ గ్రూప్‌లో Hyundai మోటర్ ఇండియా లిమిటెడ్ భాగంగా ఉంది. ఐపీవోకి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ. 1,865 నుంచి రూ. 1,960 వరకు ఉంటుంది. కనీసం 7 ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత 7 ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐపీవో కింద ఆఫర్ ఫర్ సేల్ విధానంలో 1,42,194,700 షేర్లను Hyundai మోటర్ కంపెనీ ("ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్") విక్రయించనుంది. ఆఫర్ ద్వారా సమీకరించే నిధులేవీ ("ఆఫర్ ప్రొసీడ్స్") కంపెనీకి లభించవు.

భారతదేశంలో మొదటిసారిగా డయాబెటిక్ రెటినోపతి స్క్రీనింగ్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో 101 మిలియన్లకు పైగా మధుమేహంతో బాధపడుతున్న దేశం ప్రపంచానికి మధుమేహ రాజధానిగా అవతరించింది. ఫలితంగా, మధుమేహ సంబంధిత నివారించగల దృష్టి నష్టం ఉనికిలో తీవ్రస్థాయి పెరుగుదల గమనించబడింది. డయాబెటిక్ రెటినోపతిని సకాలంలో పరీక్షించడం లో, దాని నిర్వహణ కోసం నేత్ర వైద్యుడిని సంప్రదించడంలో డయాబెటాలజిస్ట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. విట్రియో రెటినాల్ సొసైటీ ఆఫ్ ఇండియా (VRSI) మరియు రీసెర్చ్ సొసైటీ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిస్ ఇన్ ఇండియా (RSSDI) భారతదేశంలోని ప్రతి వైద్యుడు, డయాబెటాలజిస్ట్ వారి రోగులకు డయాబెటిక్ రెటినోపతి గురించి అవగాహన కల్పించడంలో సహాయపడేలా ఈ తరహాలో మొదటిదైన డయాబెటిక్ రెటినోపతి స్క్రీ నింగ్ మార్గదర్శకాలను రూపొందించడానికి కలసి పని చేశాయి.

సీఎం రాకతో మురిసిన 'కొండారెడ్డిపల్లి'

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- బతుకమ్మలు, బోనాలు, పూలతో.. సీఎంకు స్వాగతం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ వంగూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఎనుముల రేవంత్‌రెడ్డి మొదటిసారిగా ఆయన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి శనివారం విచ్చేయడంతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో ఉప్పొంగిపోయారు. దసరా పండుగకు స్వగ్రామంలో జరుపుకోవడం కోసం ప్రతి ఏడాది రేవంత్‌రెడ్డికి కొండారెడ్డిపల్లికి వస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సీఎం అయ్యాక ఇప్పటివరకు ఆయన స్వగ్రామానికి రాలేదు. శనివారం ప్రత్యేక హెలీకాప్టర్‌లో కొండారెడ్డిపల్లికి చేరుకున్న సీఎంకు



గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు.. బతుకమ్మలు, బోనాలు, గజమాలతో పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అనంతరం రేవంత్‌రెడ్డి అందరినీ పలకరిస్తూ ముందుకు కదిలారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

గ్రామంలో రూ.72 లక్షలతో నిర్మించిన కొత్త పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మామిడి మొక్కను నాటారు. రూ.55లక్షలతో అత్యాధునికంగా నిర్మించిన అమర జవాను యాదయ్య స్మారక గ్రంథాలయం, రూ.58 లక్షలతో నిర్మించిన బీసీ సామాజిక భవనం, రూ.45 లక్షలతో నిర్మించిన పశువైద్యశాల భవనాలను సీఎం ప్రారంభించారు. అలాగే, గ్రామంలో రూ.18 కోట్లతో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి పైప్‌లైన్ నిర్మాణం, మురుగునీటి శుద్ధి కేంద్రం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 64 లక్షలతో ప్రయాణ ప్రాంగణం, ప్రధాన రహదారి మీదుగా విద్యుత్తు దీపాలంకరణ, రూ.32 లక్షలతో చిల్డ్రన్‌పార్కు, బహిరంగ వ్యాయామశాల పనులకూ సీఎం శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయంకు చేరుకున్న ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో పూజారులు స్వాగతం పలకగా... స్వామి వారి దర్శించుకున్నారు. దసరా పండుగ సందర్భంగా శనివారం సాయంత్రం గ్రామశివారులోని జమ్మిచెట్టు దగ్గరికి చేరుకొని పూజలు నిర్వహించి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి దసరా పండగను స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి రానున్న

దసరా పండుగను స్వగ్రామంలో జరుపుకున్న రేవంత్‌రెడ్డి

ఆయన వెంట నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, స్థానిక ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

అధికారులు, పోలీసుల అత్యుత్సాహంపై గ్రామస్తుల ఆగ్రహం

గ్రామంలో పుట్టి, తమ మధ్య పెరిగి.. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి.. కొండారెడ్డిపల్లికి రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కాగా, గ్రామస్తులు సీఎం వద్దకు వెళ్లి విజయదశమి శుభాకాంక్షలు తెలుపుదామనుకున్న స్థానికులకు నిరాశేమిగిలింది. సీఎంను కలవడం కాదుకదా.. కనీసం దూరం నుంచైనా చూడటానికి పోలీసులు అనుమతించలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ముందు అతివినయం ప్రదర్శిస్తూ తమను దూరంగా నెట్టి వేశారని కొంతమంది గ్రామస్తులు తెలిపారు. విలేకరులకూ ఎంట్రీ పాస్‌లు ఇవ్వకపోవడంపై మీడియా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

గ్రీన్ ఎనర్జీ దిశగా ప్రపంచం అడుగులు

రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు

- రైతుకు ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్‌లో రూ.73 వేల కోట్లు కేటాయింపు
- ఆయిల్‌ఫామ్ టన్ను గెలలు రూ.20 వేలకు పైగా మద్దతు ధరకు కృషి
- అశ్వారావుపేటలో 2.5 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

నవతెలంగాణ-అశ్వారావుపేట

నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుంచి గ్రీన్ విద్యుత్ దిశగా మారుతున్నదని, రాబోయే ఆరేండ్లలో రాష్ట్రంలో దాదాపు 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉన్న ఆయిల్‌పామ్ కర్మాగారం సొంత అవసరాలకు రూ.36.5 కోట్లతో నిర్మించిన 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని శనివారం మంత్రులు తుమ్మల, పొంగులేటితో కలిసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల కోసం ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సును భట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు ఆయిల్‌పామ్ సాగుపై అడిగిన సందేహాలను మంత్రులు, అధికారులు నివృత్తి చేశారు. అనంతరం భట్టి మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసం ఖర్చు చేస్తూ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేలా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. విజయదశమి రోజు రైతుల సంక్షేమానికి పనిచేసే ఆయిల్ ఫెడ్ కంపెనీ బయో మాస్ ప్లాంట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలో గెలలు గానుగ పట్టే క్రమంలో వచ్చే ఉప ఉత్పత్తి అయిన గెలలు పీచు(చెత్త)తో 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్లాంట్ నిర్మించుకున్నట్టు చెప్పారు. రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ శాఖకు రూ.73 వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. రైతులకిచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.2 లక్షల రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లతో చేశామని, మిగిలిన రైతులకు కూడా త్వరలో మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలతో వరదలు ముంచేత్తడంతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం సైతం అందజేశామని గుర్తు చేశారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో ఈ ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ అమ్మడానికి చాలా మంది ప్రయత్నించారని, రైతులకు లాభాలు అందించే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని అమ్మకుండా ఉంచేందుకు తాను కృషి చేశానని అన్నారు. ఆయిల్‌పామ్ పంటకు రూ.20 వేలకుపైగా ధర వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని తెలిపారు. రైతులు బయట ఎక్కడా ఆయిల్‌పామ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దని, ప్రభుత్వం సరఫరా చేసే మొక్కలు మాత్రమే వేయాలని తెలిపారు. నర్సరీలో అనేక పరీక్షలు నిర్వహించిన తర్వాత మాత్రమే రైతులకు మొక్కలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించామని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో దేశంలోనే తెలంగాణ ఆయిల్‌పామ్ సాగులో ప్రథమ స్థానంలో ఉండ బోతుందని అన్నారు. గిరిజనుల ప్రాంతమైన అశ్వారావు పేట అడవులతో దట్టంగా ఉండేదని, నేడు ఆయిల్ పామ్ మొక్కలతో పచ్చగా ఉండటం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్, కూనంనేని సాంబశివరావు, జారే ఆదినారాయణ, మట్ట రాగమయి, ఆయిల్ ఫెడ్, నీటిపారుదల అభివృద్ధి, వేర్ హౌస్, మార్క్ ఫెడ్ కార్పొరేషన్ల చైర్మెన్లు జంగా రాఘవరెడ్డి, మువ్వా విజయ్ బాబు, రాయల నాగేశ్వరరావు, కొత్వాల శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యానశాఖ కార్యదర్శి, ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యస్మీన్ భాషా, సింగరేణి సీఎండీ బలరాం, కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు బాబూరావు, మధుసూధన్ రావు, జే.కిషోర్(ఇన్‌చార్జి), ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్ రెడ్డి, ప్రాజెక్టులు మేనేజర్ ఎన్.శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ పి.తిరుమలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీరు తాగి.. 60 మందికి పైగా అస్వస్థత.. ఇద్దరు మృతి

నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావ్‌పేటలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కలుషితమైన నీటిని తాగి 60 మందికి పైగా అస్వస్థతకు గురవగా.. వారిలో ఇద్దరు మృతిచెందిన ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని సంజీవన్‌రావ్ పేట్‌లో గురువారం జరిగిన ఈ ఘోర ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఓ పురాతన బావి నీటితో.. మిషన్ భగీరథ నీటిని కలిపి వాటిని నీటి ట్యాంకుల్లో నింపి కాలనీలకు కుళాయిల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. కాగా, గురువారం ఆ నీటిని తాగిన గ్రామస్తులు ఒకొక్కరుగా వాంతులు, విరేచనాలతో ఆస్పత్రుల్లో చేరడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన బోడి మహేష్(26), బాయికాడి సాయవ్వ(80) చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మృతి చెందారు. మరో 60 మందికిపైగా వివిధ ఆస్పత్రుల్లో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. అయితే, తాగునీటి బావి పక్కనే చెత్తాచెదారం, మురుగు నీటితో నిండిన పెద్ద చెరువు ఉన్నది. ఆ కలుషిత నీరు.. భూగర్భం ద్వారా బావిలోకి చేరి ఉండొచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఆ బావిలో మూడ్రోజుల క్రితం కుక్కపిల్ల పడి మృత్యువాత పడినట్టు సమాచారం. దాంతో తాగునీరు కలుషితం అయి ఉండొచ్చని గ్రామస్తులు అంటున్నారు. కాగా, గ్రామస్తులు అస్వస్థతకు గురయిన ఘటన వెలుగులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించి.. వైద్యం అందిస్తున్నారు. ఏరియా ఆస్పత్రిలో ఇప్పటివరకు 30 మందికి ట్రీట్మెంట్ చేసినట్టు హాస్పిటల్ సూపరింటెండెంట్ రమేష్ తెలిపారు.

కానిస్టేబుల్ సాగర్ ఆత్మహత్య

గంజాయి చోరీ ఘటనలో సస్పెండ్

- ఇద్దరు ఎస్ఐలు, మరో వ్యక్తి కలిసి బలి పశువును చేశారంటూ సూసైడ్ వీడియో
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో ఘటన

నవతెలంగాణ-బూర్గంపాడు

గంజాయి కేసులో సస్పెండ్ అయిన కానిస్టేబుల్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏన్కూరుకు చెందిన భూక్యా సాగర్ బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేశాడు. ఈ ఏడాది జనవరిలో బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌లో పలు కేసుల్లో సీజ్ చేసిన గంజాయి మాయమైన ఘటనలో విచారణ చేపట్టిన అధికారులు కానిస్టేబుల్ సాగర్‌ను బాధ్యుడిని చేసి సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో గంజాయి చోరీ కేసులో తనను బలి పశువును చేశారంటూ ఆరోపిస్తూ దసరా పండుగ రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతూ సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో పని చేసిన ఎస్ఐలు సంతోష్, రాజ్‌కుమార్, బూర్గంపాడుకు చెందిన గొనెల నాని అనే వ్యక్తితో కలిసి గంజాయిని అమ్ముకున్నారని సాగర్ తెలిపారు. గంజాయి మాయమైన విషయంలో ఎస్ఐల పాత్ర ఉందని, వారిని వదిలేసి తనపై చర్యలు తీసుకోవడంతో మనస్తాపానికి గురైనట్టు సాగర్ సూసైడ్ సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. తన స్వగ్రామైన ఏన్కూరులో శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా.. గమనించిన కుటుంబసభ్యులు ఖమ్మంకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా ఆదివారం చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సారొస్తారొస్తారూ..!

(మొదటిపేజీ తరువాయి)

చెప్తున్నారు. ఇప్పుడు ఆపార్టీకి పెద్ద దిక్కులుగా కేటీఆర్, హరీశ్‌రావు మాత్రమే మిగిలి ఉన్నారనీ, కేసీఆర్ కేవలం ఉత్సవ విగ్రహమేనని విమర్శలు చేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేలు, మంత్రులైతే అసలు కేసీఆర్ బతికే ఉన్నారా...అని లేని సందేహాలను ప్రజలకు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం చేపట్టిన పనులకు సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే. తమ లక్ష్యాన్ని సమర్థించుకొనేందుకు సీఎం



(ఫైల్)

రేవంత్‌రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, ఈ విషయంలో మాత్రం ప్రజలు ఆయన్ని విశ్వసించే పరిస్థితులు క్షేత్రస్థాయిలో కనిపించట్లేదు. రైతు రుణమాఫీలోనూ కాంగ్రెస్ సర్కారుకు అనేక చిక్కుముడులు పడుతూనే ఉన్నాయి. క్రమంగా ఆపార్టీపై, రేవంత్‌రెడ్డి నాయకత్వంపై ప్రతిపక్షాలు దాడిని పెంచాయి. రైతు రుణమాఫీ కాగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావించిన ప్రభుత్వం ఇప్పుడు కొద్దిగా వెనుకంజ వేస్తున్నట్టు కనిపిస్తున్నది.

అయితే రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం కచ్చితంగా అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ రెండో వారంలోపు స్థానిక ఎన్నికల్ని నిర్వహించకతప్పదని తేల్చిచెప్తున్నది. ఆ మేరకు ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని రాజకీయపార్టీల నేతలతోనూ సమావేశాలు నిర్వహించింది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించింది. బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కూడా ఎన్నికల సంఘం స్పష్టమైన వైఖరినే ప్రకటించింది. రిజర్వేషన్ల ఖరారు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదనీ, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేలోపు ఆ జాబితా ఇస్తే, అమలు చేస్తామనీ, లేకుంటే పాతపద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించేస్తామని తేల్చిచెప్పింది. దీనితో స్థానిక సమరం దాదాపు ఖాయంగానే కనిపిస్తున్నది.

ఈ దశలో బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేసుకోవడంపై దృష్టిసారించింది. ఆపార్టీ ప్రజాందోళనల్ని తాజాగా జిల్లాలకు విస్తరింపచేసింది. ఈ రేస్‌లో తామెక్కడ వెనుకబడి పోతామో అని భావిస్తున్న బీజేపీలో నేతల మధ్య అనైక్యత, ఆధిపత్యధోరణి పార్టీ శ్రేణులకు తలనొప్పిగా మారింది. చివరకు ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి 'పార్టీలో నా మాటే ఫైనల్' అని పత్రికాముఖంగా చెప్పుకొనే స్థితికి దిగజారింది. పార్టీలో పెద్ద తలలుగా ఉన్న డాక్టర్ కే లక్ష్మణ్ ప్రస్తుతం 'టచ్ మీ నాట్' అనే ధోరణిలోనే వ్యవహరిస్తున్నారు. ఇక బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి తనకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వట్లేదనీ, పార్టీ ఆఫీసులో మాట్లాడాలంటే, అనుమతి తీసుకోవాలని చెప్తున్నారని వాపోతున్నారు. దీనితో ఆయన అసెంబ్లీ ప్రాంగణంలోని బీజేపీ శాసనసభాపక్ష కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్నారు. మరో కేంద్రమంత్రి, బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ తన దూకుడు మాత్రం తగ్గించట్లేదు. జనంలోకి హిందుత్వ అజెండాను చొప్పించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అంత దూకుడు వద్దని పార్టీ అధినేత జీ కిషన్‌రెడ్డి చెప్తున్నా...'డోంట్ కేర్' అంటూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూనే ఉన్నారు. ఇక మరో ఎమ్మెల్యే రాజాసింగ్...తాను పార్టీలో సీనియర్ అయినా పట్టించుకోవట్లేదని వేరు కుంపటి పెట్టుకొని, తనగోల తాను పడుతున్నాడు. దీంతో పార్టీని ఏకతాటిపైకి తేవడం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి తలనొప్పిగా మారింది.

ఇక వామపక్షాలు మాత్రం ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా ప్రజాసమస్యలపై కలిసొచ్చే అంశాల్లో ఐక్య ఉద్యమాలు చేపడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా సీపీఐ(ఎం) భూపోరాటాలను ఉధృతం చేసింది. డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎప్పుడిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంది. వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై నిరసన గళాన్ని ప్రభుత్వానికి వినిపిస్తున్నది. మొత్తానికి పార్లమెంటు ఎన్నికల్లో పరువు పోగొట్టుకున్న బీఆర్ఎస్, ఊహించని విధంగా 8 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ రాష్ట్రంలో రెండోస్థానంలో నిలవడం కోసం అష్టకష్టాలు పడుతున్నాయి. దీనికి స్థానిక ఎన్నికలు కొలమానంగా నిలిచి, ప్రజాభిప్రాయాన్ని వెల్లడించనున్నాయి.

మధుసూదనాచారి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావుతో పాటు పలువురు నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మరణానికి కేంద్రానిదే బాధ్యత : కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రొఫెసర్ సాయిబాబా మరణం సమాజానికి తీరని లోటనీ, ఆయన మృతికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆయన మృతికి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన నివాసానికి వెళ్ళి ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా సతీమణి వసంతను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె కాంతయ్య, మారుపాక అనిల్, టీపీఎఫ్ నాయకులు రవిచంద్ర సాయిబాబా కుటుంబ సభ్యులను పరిమర్శించారు.

రాజ్యం పరోక్ష హత్య : పి రంగారావు

సాయిబాబాను రాజ్యం పరోక్షంగా హత్య చేసిందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మరణం అనే మాటున చంపబడ్డాడని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం నిలబడినందుకు, వామపక్ష విప్లవ మేధావిగా ఉన్నందుకు ఆయనను అక్రమ కేసుల్లో ఇరికించి 3,588 రోజులు నాగపూర్ అండా సెల్లులో నిర్బంధించారని తెలిపారు. 90శాతం వికలాంగుడైన సాయిబాబ పట్ల మోడీ, షా ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని విమర్శించారు.సాయిబాబా మృతికి సంతాపాన్ని, ఆ కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో పండగ సీజన్ అనేది ఛానల్ భాగస్వాములతో సంబంధాలను శక్తివంతం చేయడానికి, ఉద్యోగులను గుర్తించడానికి, సహోద్యోగులతో వేడుక చేయడానికి వ్యాపారాల కోసం కీలకమైన సమయంగా ముద్ర వేసింది. ఈ కీలకమైన కార్పొరేట్ అవసరాన్ని పరిష్కరిస్తూ, ప్రత్యేకమైన కార్పొరేట్ గిఫ్టింగ్ స్టోర్ ను అమేజాన్ బిజినెస్ ప్రారంభించింది- ఇది భారతదేశపు ప్రముఖ బి2బి ఆన్ లైన్ మార్కెట్ ప్రదేశం- ఇది 8,500కి పైగా జిఎస్టీ ప్రారంభించబడిన ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది, విస్తృత శ్రేణి బహుమతుల ఆప్షన్స్ తో, మిక్సర్ గ్రైండర్లతో శక్తివంతంగా అనుగుణ్యతను కలిగి ఉంది మరియు జ్యూసర్స్ అత్యంత బహుమానపూర్వకమైన వస్తువులుగా 5.5%X YoY వృద్ధిని సాధించాయి తదుపరి కుకర్స్ వంటి ఇతర కిచెన్ వేర్ వంటివి 3X వృద్ధిని సాధించాయి.